# వైభవోపేతంగా శ్రీమద్భాగవత అష్టమ సప్తాహమహోత్సవాలు



2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 09, సెప్టెంబర్ 2023 16 పేజీలు



ఖమ్మం కార్పొరేషన్‌పై..

# కాసుల వర్షం

కార్పొరేషన్ అభివృద్ధికి మరో రూ.100కోట్లు

నిధులు మంజూరు చేసినందుకు మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన పువ్వాడ

మంత్రికి అభినందనలు తెలుపుతూ జీవో కాపీని అందించిన మంత్రి కేటీఆర్

నిధులు మంజూరు పట్ల ఖమ్మం ప్రజలు హర్షం

16లో..



# పోడు పోరు

**దమ్మపేటరూరల్,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** పోడు భూములకు పట్టాలను ప్రభుత్వం లాంచనంగా అందిస్తున్న క్రమంలో గిరిజనులు పోడు భూముల వైపు ఎక్కువుగా ఆసక్తి కనబరుస్తున్నారు. అసలే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోడుభూముల ఘటనలో ఒక ఫారెస్ట్ అధికారిని నరికి చంపిన ఘటన ఇప్పుడిప్పుడే ప్రజలు మరచిపోయి ప్రశాంతంగా లా ఆండ్ ఆర్డర్ పనిచేస్తుందనుకుంటున్న పరిస్థితుల్లో మళ్ళీ భూ వివాదాలు రగులుతున్నాయి. అశ్వారావుపేట మండలంలో కూడా ఎన్నో అవాంచనీయ ఘటనలు చోటుచేసుకున్న పరిస్థితిని పాఠకులు గ్రహించారు. అంతా సద్దుమణిగిన తర్వాత దమ్మపేట మండలంలో మళ్ళీ పోడు భూముల పోరాటాలు పురుడు పోసుకుంటున్నాయి. మండల పరిధిలోని నాగుపల్లి పంచాయతీలోని నల్లివారిగూడెం బీట్ లో శుక్రవారం గిరిజనులకు, అటవీశాఖాధికారులకు మధ్య తోపులాట, వాగ్వివాదం చోటు చేసుకుంది.మొత్తం 300 నుండి 400 ఎకరాల వరకు ఈ భూ ములు ఉన్నాయి. దాదా పుగా 20 గంటల సేపు ఉత్కం ఠంగా అక్కడ పరిస్థితి నెలకొంది.

గిరిజనులకు అటవీశాఖాధికారులకు మధ్య వాగ్వివాదం

రిజర్వు ఫారెస్ట్‌లో పోడుకు యత్నించిన గిరిజనులు

పోలీస్ సహకారంతో అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులు

జాయింట్ సర్వే జరపాలని గిరిజనుల డిమాండ్

2వ పేజీలో...



**మధిర,ప్రభాతవార్త:** ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా అసమానతలను రూపుమాపాలన్న లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ ఆసరా పథకాలు పక్కదారి పడుతున్నాయి. రాజకీయాలు ఎన్నికల వరకే అంటూ ప్రగల్భాలు పలుకుతున్న నాయకులు స్వపార్టీ ప్రాభల్యం కోసం తమవారికే ప్రభుత్వ పథకాలను అందించేందుకు చేస్తున్న కార్యకలాపాలు సామాన్య,మధ్యతరగతి ప్రజల్లో ఆవేదనలకు, విమర్శలకు తావిచ్చేదిగా మారుతున్నాయి.



# సామాన్యునికి అదని ద్రాక్షగా.. సంక్షేమం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా ఇటీవలి కాలంగా ప్రబలంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలవారిగా ఆర్థిక స్వావలంభన దిశగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు పథకాల లబ్దిదారుల ఎంపికల్లో జరుగుతున్న కార్యక్రమాలు గడిచిన నాలుగున్నరేళ్ళుగా జుగుప్సా కరంగా మారాయి. ఇదిలా ఉండగా, మధిర నియోజకవర్గం పరిధిలోని చింతకానికి చెందిన మరియమ్మ' సంఘటనతో స్పందించిన కాంగ్రెస్‌పార్టీ సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రంలో

2లో...

'పథకాలు' 'బంధు'ల వర్తింపులో రాజకీయ జోక్యం

ఏ అండాలేనివారికి దరిదాపులకు రాని పథకాలు

ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని కోరుతున్న ప్రజలు



# ఖమ్మం నియోజకవర్గమే నా ఇల్లు

75 ఏళ్ల తరువాత ఖమ్మంకు మంత్రి పదవొచ్చింది

స్థానికేతరులు వస్తే మళ్లీ మనకు కష్టాలే

ఖమ్మం మరో హైదరాబాద్ కావాలంటే బీఆర్ఎస్ గెలవాలి

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త** 75 ఏళ్ల చరిత్రలో ఖమ్మం నియోజకవర్గానికి ఇన్నాళ్లకు మంత్రి పదవి వచ్చిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా మన మంత్రి రూపురేఖలే మార్చుకోగలిగామని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించుకోవడం ద్వారా రానున్న రోజుల్లో హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చేసుకుందామన్నారు. స్థానికేతర నేతల విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎన్నికలు రాగానే వారు తిరిగి ఖమ్మం వైపు కూడా చూడరని అన్నారు.

2లో...





2వ పేజీలో...

# వైరా బీఆర్ఎస్‌లో దళిత బంధు చిచ్చు

మంత్రి అజయ్‌పై నిప్పులు చెరిగిన రాములు నాయక్

కమీషన్‌లు తీసుకున్నారంటూ లబ్ధిదారుల ఆరోపణలు

సభ జరుగుతుండగానే వెళ్ళిపోయిన కొందరు నాయకులు

ఇటు మంత్రి అటు ఎమ్మెల్యే మధ్య నలుగుతున్న నాయకులు

# అగ్రజుని ఉగ్రరూపం



12వ పేజీలో...

పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలిచి తీరాలి

శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న పెద్దాయన

తనవల్ల లబ్ధి పొందినవారంతా ఆలోచించాలంటూ హితవు

## ఖమ్మం నియోజకవర్గమే నా ఇల్లు

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ నందు అర్హులైన వారికి మంజూరు చేసిన లైసెన్స్‌ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హాజరైయ్యారు. తొలుత మూడు బొమ్మల సెంటర్ నుండి పత్తి మార్కెట్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. రవాణా శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి నేటికీ నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి పువ్వాడకు పలువురు పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు. భారీ గజమాలతో మంత్రి పువ్వాడను సత్కరించారు. అనంతరం లైసెన్స్‌లు పొందిన 150 మందికి వారికి స్వయంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం మార్కెట్ వరంగల్ ఎనిమావిల మార్కెట్‌తో పోటీ పడుతుందని, మన మార్కెట్‌కు పక్క జిల్లాల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా సరుకు వస్తుందని అన్నారు. ఎవరైతే కుటుంబ సభ్యులు పోయారో వారికి కూడా లైసెన్సులు ఇప్పిచామని, దొరెపల్లి శ్వేత చైర్మన్ అయిన దగ్గర నుండి లైసెన్సులు ఇవ్వాలని ప్రతి నిత్యం అడిగేవారని అన్నారు. నేను దేనికి భయపడానని, కానీ అవినీతికి భయపడతాను అని అన్నారు. కొంతమంది పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడతారని, వారి స్థాయి మరిచి అబద్ధాలు ప్రచారం చేస్తారని కాని ప్రజలకు అన్ని తెలుసు అన్నారు. అర్హులైన వారికి మాత్రమే లైసెన్సులు ఇవ్వండి అని సూచించానని, అలానే ఇస్తున్నామని, అర్హులైన వారి వద్ద నుండి అధికంగా ఒక్క రూపాయి కూడా వసూలు చేయకూడదని హెచ్చరించానని అన్నారు. ముందుగా అర్హులైన 150 మందికి లైసెన్సు లు మంజూరు చేశామని, మరో 20 మందికి లైసెన్స్ ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. నా హయాంలో దాదాపుగా 300 మందికి లైసెన్సులు మంజూరు చేశామని అన్నారు. నేడు ఖమ్మం మున్సిపాలిటీ రూ.100 కోట్లు మంజూరు చేపించుకుని వచ్చాను అని అన్నారు. మరొకసారి అవకాశం వస్తే హైదరాబాద్ తర్వాత ఖమ్మం నగరం అన్నట్లుగా అభివృద్ధి చేసి చూపుతా అని, రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా ఈ భూమి పుత్రుడికి అవకాశం ఇవ్వాలని, పక్క ఊరు వాడు వచ్చి ఇక్కడ పోటీ చేస్తే గెలిచాడు అంటే వాడు తిరిగి వాడి ఇంటికి వెళ్తాడాని, ఈ నియోజకవర్గం మా ఇల్లు మీరంతా నా కుటుంబ సభ్యులు అని అన్నారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంత్రిగా 4 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు పాలకవర్గం, మార్కెట్ ఉద్యో గులు, వ్యాపారస్తులు, రైతుల తరుపున శుభాకాంక్షలు తెలిపి, మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో గతంలో రూ. 100 కోట్లు కేటాయిస్తే చాలా గొప్పగా ఫీల్ అయ్యే వాళ్లం అని, కానీ మంత్రి పువ్వాడ అజయ్ రూ.3వేల కోట్లతో అభివృద్ధి చేశారని, ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రధాత మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కే మన ఓటు అని, మళ్లీ వారికి హ్యాట్రిక్ అందించాలని అన్నారు. మోటార్ సైకిల్ మీంద ఇంటింటికి తిరుగుతూ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన నాయకుడు మంత్రి పువ్వాడ అన్నారు. మంత్రి పువ్వాడ అజయ్ అసవరం జిల్లాకు ఉందని, ఆయన ఓటు కోసం బయట తిరగకుండానే ఓట్ వేసి ఆయనను గెలిపించాలని అన్నారు.

## వైభవోపేతంగా శ్రీమద్భాగవత అష్టమ సప్తాహమహోత్సవాలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శ్రీమద్భాగవత సప్తాహము మహోత్సవాలు జరుగుతున్నాయి. ఈ నెల 4 తేదీ నుండి 11వ తేదీ వరకు జరిగే ఈ అష్టమ శ్రీమద్భాగవత సప్తాహము మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా అర్చకస్వాములు శుక్రవారం చిత్రకూట మండలంలో ముందుగా ఉదయం 6 గంటల నుండి 7.30వరకు ఆరాధన, సేవాకాలం, శాత్తుమొరై శాస్త్రోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా 7.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు గోపూజ, ఛతుఃస్థానార్చన, దశమస్కంధ హోమము, 8,9వ స్కంథములు పూర్తి పారాయణంను ఉపన్యాసకులు శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆస్థాన స్థానాచార్యులు కే.ఈ.స్థలశాయి వివరింపజేశారు. నిత్యపూర్ణాహుతి, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు.

**-ఉల్లాస భరితంగా ఉట్లకొట్టుట కార్యక్రమం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆవరణంలో గురువారం శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని ఉట్లుకొట్టుట కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు దేవస్థాన సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమం దేవస్థానంలో ఉల్లాసభరితంగా సాగింది. అదేవిధంగా సాయంత్రం 5 గంటల నుండి చిత్రకూట మండపంలో శ్రీమద్భాగవత ప్రవచనము జరిగాయి. రాత్రి 8 గంటల నుండి 8.15 నిమిషాల వరకు మంగళాశాసనము, తీర్థ - ప్రసాద వినియోగ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పోడు పోరు

ఏదైనా జరగరాని ఘటనలకు ఎక్కడైనా పరిస్థితిలు దారితీస్తాయోనని ప్రతి ఒక్కరిలో ఆందోళన మొదలయ్యింది. చివరకుపోలీసుల ఎంట్రీతో తాత్కాలికంగా వివాదం సర్దుమణిగింది.వివాదానికి అసలు కారణమేంటని పరిశీలన చేస్తే కొందరు గిరిజన పెద్దలు తెలిపిన వివరాల ప్రకారం గతంలో కొన్ని సంవత్సరాల క్రితం ప్రస్తుత వివాదానికి గురైన భూమిలో వెదురు కోపులు ఉండేవని సమాచారం. వాటిని స్థానికంగా ఉన్న కొందరు గిరిజనులు నరికి పూర్తిగా నేలను చధును చేసి బొబ్బర పంటలను కూడా పండించుకున్న సందర్భం ఉంది. ఆ సమయంలో అక్కడికి వచ్చిన అటవీశాఖాధికారులు గిరిజనులకు అడ్డుతగిలి ఇది ఫారెస్ట్‌కు సంబంధించిన భూమి దీనిలోకి ఎవరూ అక్రమంగా చొరబడకూడదని హెచ్చరికలు జారీ చేశారు. కొంతకాలం తర్వాత గ్రామసభలలో ఇదే విషయమై అధికారులను నిలదీశారు గిరిజనులు. అప్పుడు జాయింట్ సర్వే జరిపించండి, ఎవరదని తేలితే వారికే అట్టి భూములను వదిలేయాలంటూ తీర్మానాలు కూడా చేసుకున్నారు. అప్పటి నుండి నేటి వరకు ఎటువంటి తీర్మానాలు, జాయింట్ సర్వేలు జరగలేదు. తాజా గా రెండు మూడు సంవత్సరాల క్రితం అటవీశాఖాధికారులు వివాదంలో ఉన్న భూమికి నలువైపులా జెసిబి సహకారంతో ట్రెంచ్ వేశారు. ఆ సమయంలో కూడా నాగుపల్లి, లింగాలపల్లి, నల్లివారిగూడెం, తదితర ప్రాంతాల నుండి వివిద తెగలకు చెందిన గిరిజనులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అటవీశాకాధికారులకు ,గిరిజనులకు మధ్య ఆనాడు కూడా కొద్దిగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. జెసిబీల ను అడునడకున్నాగానీ రాత్రి సమయంలో ట్రెంచ్ పనులు పూర్తి చేశారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. అప్పటి నుండే ఇరువురి మధ్యన ఈ వివాదం రగులుతునే ఉంది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం పోడుదారులకు పట్టాహక్కు పత్రాలు ఇస్తుండటంతో మళ్ళీ గిరిజనులు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నారు. వాస్తవంగా భూమిలేని నిరుపేదలు పోడు కొట్టుకుని సాగులో ఉన్నారడానికి గతంలో వారు పండించిన పంటలే సాక్ష్యాలుగా ఉండాలి మరి. దానికి తోడు తహశీల్దార్ ద్వారా జాయింట్ సర్వే జరిపించాలని అప్పుడు వాస్తవ, అవాస్తవాలు తేటతెల్లమవుతాయని గిరిజనులు వాదిస్తున్నారు. అందుకు ఫారెస్ట్ అధికారులు మాత్రం నోరుమెదపడం లేదు. గిరిజనుల దగ్గర మాత్రం భూములకు సంబందించిన టొంచ్ మ్యాప్‌లు, భూధాన్ భూములని నిరూపించడానికి తగిన సర్వే నంబర్లు ఉన్నాయంటూ గిరిజనులు వాదిస్తున్నారు.

**ఫారెస్ట్ అధికారులు ఏమంటున్నారంటే...**

దాదాపుగా 75 హెక్టార్లలో ఉన్న పూర్తిగా రిజర్వు ఫారెస్ట్ లో నాలుగు గ్రామాలనుండి దాదాపుగా 200 మంది గిరిజన రైతులు అక్రమంగా చొరబడ్డారని తెలుసుకొని వారిని అడ్డగించే యత్నం చేశాము.ప్రస్తుతం ఈ భూమిలో కొంత వరకు గ్రాస్ ప్లాంటేషన్ ,మరి కొంత భాగం జామాయిల్ ఉంది. జామాయిల్ నరుకుతూ పక్కనే ఉన్న గ్రాస్ ప్లాంట్ లోకి కూడా గిరిజనులు చొరబాటు కు పూనుకోవడంతో అడ్డుకున్నాము. కొంతసేపు ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. దాదాపుగా 40 మంది అధికారులం మాత్రమే ఉన్నాము, మా దగ్గర ఎటువంటి ఆయుధాలు కూడా లేవు, పొరబాటున ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకొని ఏదైనా తీవ్రంగా ఘర్షణ జరిగితే ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున ముందస్తుగా దమ్మపేట పోలీసులకు సమాచారం అందించడతో యస్సై రవికుమార్ తన సిబ్బందితో హాజరయ్యారు. ప్రస్తుతానికి ఎటువంటి వివాదం లేకుండా మళ్ళీ వస్తామంటూ గిరిజనులు వెనక్కి తిరిగి వెళ్ళేలాగా పోలీసు అధికారులు సహకరించారు. కార్యక్రమంలో ప్లాంటేషన్ డివిజనల్ మేనేజర్ చంద్రమోహన్,డిప్యూటీ ప్లాంట్ మేనేజర్ సిద్దార్ధకుమార్,అసిస్టెంట్ ప్లాంట్ మేనేజర్ పసుమర్తి రమేష్,దమ్మపేట రేంజర్ కరుణాకర చారి,ప్లాంటేషన్ మేనేజర్ గోపీప్రసాద్, డిఆర్ఓ,ఎఫ్‌బివో,ఎఫ్ఎస్ఓలు,క్యాంప్ ఓచర్స్,ప్లాంట్ ఓచర్స్,తదితరులు ఉన్నారు.

## వైరా బీఆర్ఎస్‌లో దళిత బంధు చిచ్చు

**వైరా, ప్రభాతవార్త :**

వైరా బీఆర్ఎస్‌లో దళిత బంధు చిచ్చుపెట్టింది. ప్రస్తుత ఎమ్మెల్యే రాములునాయక్ పంపిన దళితబంధు జాబితాలో పేర్లు ఎంపిక కాలేదని, మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ పంపిన జాబితాలోని పేర్లు దళిత బంధుకు ఎంపిక అయ్యాయని ప్రస్తుత ఎమ్మెల్యే రాములు నాయక్ పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉండగా మాజీ ఎమ్మెల్యే పంపిన పేర్లు ఎలా వచ్చాయని, మంత్రి అజయ్‌కుమార్‌పై ఫైర్ అయ్యారు. మాజీ ఎమ్మెల్యే పంపిన జాబితాకు ప్రాముఖ్యతను ఇచ్చి మంత్రి అజయ్‌కుమార్ ఎండాఫ్ చేసి మంజూరు చేశారని ఆయన ఆరోపించారు. శుక్రవారం వైరాలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశం బీఆర్ఎస్ పార్టీలో కలవరానికి దారి తీసింది. తన అధికారాలను తాను నిర్వర్తించకుండా అడ్డుకుంటున్నారని రాములు నాయక్ ఆరోపించారు. మదన్‌లాల్‌కు తనకు మధ్య మంట పెట్టి అందులో మంత్రి అజయ్‌కుమార్ చలికాజుకోవాలని చూస్తున్నారని రాములునాయక్ విమర్శించారు. అయినా కేసీఆర్‌కు ఇచ్చిన మాట ప్రకారం తాను మదన్‌లాల్ గెలుపుకోసం పనిచేస్తానని అంటూనే మంత్రిపై ఘాటు విమర్శలు చేశారు. వేదికపై నుండి మంత్రిని దూషించడాన్ని జీర్ణించుకోలేని కొంత మంది బీఆర్ఎస్ నాయకులు సమావేశం జరుగుతుండగానే వెళ్ళిపోయారు. వైరా బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లాలోనే కాక, రాష్ట్ర బీఆర్ఎస్‌లో కూడా హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నికల వేళ వైరా బీఆర్ఎస్‌లో దళితబంధు ఎంపికలతో రాజుకున్న మంటలు ఆ పార్టీకి నష్టం చేస్తాయని పరిశీలకులు అంటున్నారు. ఇప్పటికే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరారు. అదేవిదంగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ఈ నెల 17న కాంగ్రెస్ కండువా కప్పుకుంటారనే ప్రచారం జరుగుతుంది. ఇలాంటి తరుణంలో ఉన్న బీఆర్ఎస్‌లో వర్గ విభేధాలు ఏర్పడి ముక్కలు, చెక్కలైతే పార్టీకి తీరని నష్టం జరుగుతుందని బీఆర్ఎస్‌లోని కొందరు నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**-ప్రస్తుత ఎమ్మెల్యే జాబితా ఎందుకు ఆగింది ..!**

దళితబంధు మంజూరు జాబితాలో ప్రస్తుత ఎమ్మెల్యే రాములు నాయక్ పంపించిన పేర్లు పూర్తి స్థాయిలో రాకుండా ఎందుకు ఆగాయనే అంశంపై పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. రాములునాయక్ ఆవేదనకు అర్థం ఏంటి ..? మంత్రిపై ఆయన చేసిన ఆరోపణలు సబబు ఏనా ..? అనే అంశంపై పార్టీ కార్యకర్తల్లో చర్చ జరుగుతుంది.

**-దళిత బంధు కోసం కమీషన్‌లు తీసుకున్నారు..**

ఇదిలా ఉంటే ప్రస్తుత ఎమ్మెల్యే రాములునాయక్ అనుచరులు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన దళిత బంధు లబ్ధిదారుల నుండి రూ.2లక్షల చొప్పున వసూలు చేశారని ఆరోపిస్తూ కొంతమంది సభా ప్రాంగణం వద్దకు వచ్చే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఏన్కూరు మండలంలోని తిమ్మారావుపేట, ఏన్కూరు ఆ తరువాత జూలూరుపాడు, లింగనపేట గ్రామాలకు చెందిన కొందరూ తమ వద్ద రూ.2లక్షల చొప్పున గత ఏడాది ఆగష్టులో దళిత బంధు ఇప్పిస్తామని తీసుకున్నారని, ఇప్పుడు అడిగితే ఇంకా మంజూరు కాలేదని చెపుతున్నారంటూ మీడియా ముందు కూడా కొందరు ఆరోపించారు.

**-ఇద్దరు మధ్య నలుగుతున్న నాయకులు**

వైరా మండలానికి చెందిన ముఖ్యనాయకులు కొందరూ శుక్రవారం సంబవించిన తాజా పరిణామాలతో ఇటు మంత్రి అటు ఎమ్మెల్యే మధ్య నలిగిపోతున్నారు. తాము కూర్చొని ఉన్న వేదికపై నుండి ఎమ్మెల్యే మంత్రిని ఇష్టం వచ్చిన రీతిలో విమర్శలు చేస్తూ దూషిస్తుంటే దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు ముఖ్యకార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన వైరా మున్సిపల్ వైస్‌చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు సభ నడుస్తుండానే లేచి వెళ్ళిపోయారు. ఆ తరువాత ఎమ్మెల్యే రాములు నాయక్ వారికి ఫోన్ చేసి సభ పూర్తి కాకుండానే ఎలా వెళ్ళిపోయారంటూ ప్రశ్నిం చారు. అది తమకు అవమానించడం కాదా అని ఎమ్మెల్యే నిలదీయడంతో ఏం చెప్పా లో అర్థంకాక మౌనం వహించాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు. వైరాలో తలెత్తిన ఈ దళితబంధు ఎంపికల అంశంపై జిల్లా నాయకత్వం కానీ, మంత్రి కానీ కలగచే సుకుని సమన్వయం చేయాలని వారు కోరుతున్నారు. శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం రసాభాసాగా ముగిసింది. దీనిపై అధినాయకత్వం చర్య లు తీసుకోకపోతే పార్టీ తీవ్రంగా నష్టపోతుందని ఆ పార్టీ నేతలు కొందరు పేర్కొంటున్నారు.

## అందనిద్రాక్షగా 'సంక్షేమ పథకాలు'

(మొదటి పేజీ తరువాయి..)

దళితవర్గాలపై జరుగుతున్న దాడులు, హింసాత్మకసంఘటనలపై నిరసిస్తూ ప్రభుత్వానికి స్వయంగా సిఎంకు ఇచ్చిన నివేదిక, దళితవర్గాలకు స్వావలంభన దిశగా ఎస్సీలసంక్షేమంపై నివేదించిన సూచనల నేపథ్యంలో పురుడుపోసుకున్న దళితబంధు హుజురాబాద్ ఎన్నికల సందర్భంగా అమలుజరగడం విదితమే. ఈక్రమంలో మరియమ్మకుటుంబానికి న్యాయం జరగడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 5నియోజకవర్గాలలో దళితబంధును పైలట్‌ప్రాజెక్టుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేయడం తెలిసిందే. పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలంలో, మధిర మండలంలోని రొంపిమళ్ళ గ్రామంలోని ఎస్సీలకు రాజకీయాలకు అతీతంగా అందరికి ఈ ఫలాలు అందడం హర్శించదగిందిగా చెప్పవచ్చు. రాష్టంలో ఇతర నియోజకవర్గాలతో పోల్చితే లబ్దిదారులందరికి రూ.10లక్షలు పూర్తిస్థాయిలో ఎటువంటి కమీషన్లు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా లబ్దిదారులు పెట్టుకున్న ప్రాజెక్టుకు అనుగునంగా తొలివిడతలో అందడం జరిగిందని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా, ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం నియోజవర్గాల వారిగారెండో విడతలో 500లకు తోడు మరో 600ల మంది లబ్దిదారులకు ఈపథకాన్ని అందించేందుకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో అటు అధికార బిఆర్ఎస్‌పార్టీ, ఇటు కాంగ్రెస్‌పార్టీ స్వలబ్దిదారుల ఎంపికలో తలమునకలైపోయాయి. నియోజకవర్గాల పరిధిలో ఎమ్మెల్యేలకే ఎంపిక అవకాశాలను కల్పించిన ప్రభుత్వం మధిరలో మాత్రం బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జ్, జడ్పీచైర్‌పర్సన్‌గా ఉన్న రానున్న ఎన్నికలకు ఆపార్టీ అభ్యర్ధిగా ప్రకటించిన లింగాలకమల్‌రాజ్ నేతృత్వంలో లబ్దిదారులను ఎంపిక చేసేందుకు వీలు కల్పించినట్లుగా సిఎం అధికారికంగా ఆదేశాలు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈక్రమంలో ఆపార్టీకి చెందిన కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకుల వారిగా ఈ ఎంపిక ప్రక్రియను చేపడుతుండడంతో అటు కాంగ్రెస్‌పార్టీ వారు తయారుచేసే లిస్టా, లేక బిఆర్ఎస్ వారి లిస్ట్ తుది ఎంపికకు పోతుందా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉండగా ప్రతి సంక్షేమ పథకానికి అర్హులైన వారిని ఎంపిక చేయడం ద్వారా ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరే అవకాశం ఉండగా, అధికార, ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్న తీరు ఏరాజకీయ నాయకుల అండ లేనివారికి ఆశనిపాతంగా అందనిద్రాక్షగా మారగా, కొంతమంది నాయకులకు 'పరోక్షంగావరం'గా మారిందన్న విమర్శలు బలంగా వినవస్తున్నాయి. ఇదిలా ఉండగా ప్రభుత్వం అమలుచేసిన బిసిబంధు,మైనార్టీబంధు లబ్దిదారుల ఎంపికల ప్రక్రియ ఏకపక్షంగా అధికారపార్టీకి చెందిన వారికే దక్కడం గమనార్హం.


'పథకాల' ఆశతో గులాబీ గూటికి : గడిచిన ప్రస్తుత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలు, ఆర్థిక చేయూత పథకాలు, చేతివృత్తులకు తోడ్పాటు కు సంబందించి అధికార బిఆర్ఎస్‌పార్టీకే అధిక ప్రాధాన్యత ఉండడంతో వాటి ప్రయోజనాలు కూడా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆపార్టీ కార్యకర్తలకు,సానుభూతిపరులుగా ఉన్న వర్గాలకే అందాయనడంలో సందేహం లేదు. కాగా ఇటీవలి ప్రభుత్వం ఎన్నికల ముందు సామాజికవర్గాల వారిగా అమలుచేస్తున్న 'బంధు'లకు సంబందించి అధికార పార్టీ సభ్యులకే దక్కడం, త్వరలోనే దళితబంధుతో పాటు ఇతర బంధు'లు పథకాల ఎంపికలో మరి కొంతమందికి కూడా పథకాలు ఇవ్వనున్నారన్న ప్రచారాల నేపథ్యంలో తమకు కూడా అవకాశం దక్కాలన్న ఆశలతో ఇతర పార్టీలకు చెందిన వారు స్థబ్దతగా ఉండే వారు అధికారపార్టీలో చేరేందుకు సిద్దమవుతున్న స్థితి. దీనికి తోడు నియోజకవర్గంలో బోనకల్ మండలాన్ని పైలట్‌ప్రాజెక్టుగా ఎంపిక చేయనున్నారన్న ప్రచారం జోరందుకోవడంతో ఇటీవలికాలంలో గులాబిదళంలో చేరికలు విస్తృతంగా సాగుతున్నాయి. సంక్షేమపథకాల అమలుతో పాటు అధికారపార్టీ నాయకుల విస్తృత ప్రచారం గ్రామాల్లో ఆపార్టీకి బలాన్ని చేకూర్చేదిగా మారిందనేది సుస్పష్టం.

ఫలాలు అందరికి అందాలి : రాష్ట ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల ఫలాలు రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికి అందాల్సిన అవసరం ఉంది. రాజకీయపార్టీల అధిపత్యం,జోక్యంతో జరుగుతున్న ఎంపికల నేపథ్యంలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోగా, ప్రజాధనంతో జరుగుతున్న ఆర్థిక చేయూతపై నిర్ధిష్టమైన పరిశీలన,పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం. ఇప్పటివరకు ఎంతమేరకు స్వావలంభన జరిగిందో స్పష్టత లేకపోవడం వలన నూటికి 95శాతంకు పైగా నిరుపయోగంతో పాటు ఎప్పటిలాగే కొంతకాలానికి యధాస్థితి నెలకొనడంతో పాటు వ్యవస్థలో సామాజిక అసమానతలు పొడచూపె అవకాశం ఉంది. పారదర్శకతో లబ్దిదారుల ఎంపికకు ఉన్నతస్థాయి అధికారుల పర్యవేక్షణతో మార్గదర్శకాలు నిర్ధేశించడంతో పాటు ప్రభుత్వం అందించే ప్రతిరూపాయి ఆకుటుంబాల్లో భవిష్యత్ ఉద్దీపనిగా మారేలా చూడాలని అన్నివర్గాల ప్రజలతోపాటు నిరుద్యోగులు కోరుతున్నారు.

# ట్రాక్టర్ ఇంజన్‌కు నిప్పపెట్టిన గుర్తు తెలియని దుండగులు

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**

వ్యవసాయ అవసరాల కోసం కొనుగోలు చేసిన ట్రాక్టర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్ ఇంజన్‌కు నిప్పంటించి పరారైన సంఘటన మండల పరిధిలోని ఏనుగుంట తండా గ్రామ పంచాయితీ శివారు నాయకులతండాలో శుక్రవారం తెల్లవారుజామున సుమారు నాలుగున్నర గంటల సమయంలో చోటు చేసుకుంది. ట్రాక్టర్ యజమాని తెలిపిన వివరాలు ప్రకారం నాయకుల తండాకు చెందిన



బానోతు టిక్యాకు ఆయన వ్యవసాయ అవసరాల నిమిత్తం ట్రాక్టర్‌ని కొనుగోలు చేయగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం తెల్లవారుజామున ట్రాక్టర్‌కి నిప్పటించించి పరారయ్యారని ఆయన వివరించారు. వెంటనే దోష/లను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కష్టపడి తనకున్న వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో ఎదుగుదలని ఓర్వలేక కొందరు వ్యక్తులు ఈ ఘనటకు పాల్పడి ఉంటారని ఆయన అభిప్రాయపడుతున్నారు.

# డెంగ్యూతో చికిత్సపొందుతూ విద్యార్థిని మృతి

-ప్రచారాలకు పరిమితంగా మారిన వైద్యశాఖ-క్షేత్రస్థాయిలో విధులపై అలసత్వం- డెంగ్యూ' జ్వరాల బారిన గ్రామాల్లో రోగులు

**మధిర,సెప్టెంబర్8ప్రభాతవార్త**

డెంగ్యూ వ్యాధికి గురై చికిత్స పొందుతూ మడుపల్లిగ్రామానికి చెందిన తాటికొండ హైమవతి(15) అనే విద్యార్థిని గురువారం అర్ధరాత్రి మృతిచెందింది. ఈమె గడిచిన కొద్దిరోజుల క్రితం జ్వరంతో బాదపడుతుండడంతో వైద్యచికిత్సలు అందించారు. రెండురోజుల క్రితం పరిస్థితి విషమించడంతో విజయవాడలోని ఓప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాసవిడిచింది. ఈమె పట్టణంలోని శ్రీనిధి కళాశాలలో ఇంటర్(ప్రధమ)చదువుతున్నది. హైమవతి మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. ఇదిలా ఉండగా డెంగ్యూతో విద్యార్థిని మృతిచెందడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గ్రామంలో తహాశీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ రమాదేవి. వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది. మున్సిపల్ సిబ్బంంది గ్రామంలో పర్యటించి రక్తనమూనాలను సేకరించడంతో పాటు సానిటేషన్ చర్యలు చేపట్టారు. కాగా గ్రామంలో అనేకమంది జ్వరాల బారిన పడి చికిత్సలు పొందుతున్నా కూడా స్పందించని యంత్రాంగం హైమవతి మరణించిందన్న సమాచారంతో గ్రామంలో పర్యటించడం, ఆర్భాటంగా పారిశుద్ధ్య,వైద్యచర్యలు చేపట్టడం పై గ్రామస్తులు విమర్శలు చేసారు.

సీజనల్ వ్యాధులు ప్రభావం ప్రభలంగా ఉండే మధిర సబ్‌డివిజన్‌లో ముందస్తు చర్యలు చేపట్టడంలో వైద్యఆరోగ్యశాఖ పూర్తివైఫల్యం





చెందింది. గ్రామాలలో ప్రభుత్వం పల్లెదవాఖానాలను, బస్తీదవాఖానాలను పెట్టడంతో పాటు అందుబాటులో ఉండే పిహెచ్‌సిలలో క్షేత్రస్థాయి సిబ్బందిని నియమించి ప్రజలకు ఆరోగ్యసేవలను అందించేందుకు చేస్తున్న చర్యలు ప్రచారార్భాటంగానే మిగులుతున్నాయన్న విమర్శలు ప్రజలనుండి వినవస్తున్నాయి. సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయడం, జ్వరాలు, ఇతర అనారోగ్యపరిస్థితులకు సంబందించి పంచాయితీరాజ్, మున్సిపల్ శాఖల సమన్వయంతో గ్రామాలలో పారిశుద్ధ్యం, దోమల నిర్మూలన చర్యలపై దృష్టిసారించకపోవడం వంటివి అంశాలు ప్రాణాంతక పరిస్థితులకు రోగులను తీసుకువచ్చేవిధంగా మారేంతవరకు చేరుతుండడంతో గ్రామాల్లో జ్వరాలు విస్తరిస్తున్నాయి. కేవలం కొంతమంది మాత్రమే విధుల్లో బాద్యతలను పంచుకుంటూ ప్రజలకు సేవలందించేందుకు కృషిచేస్తుండగా, ఉద్యోగబాద్యతలలో బాగంగా చేసే పనులను పబ్లిసిటీకోసం ఉపయోగించుకుంటూ కొంతమంది వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. గత నాలుగేళ్ళుగా మధిర సబ్‌డివిజన్ పరిధిలో అనేక గ్రామాలలో డెంగ్యూ, విషజ్వరాలు ప్రభలిన పరిస్థితులు కొనసాగిన నేపధ్యంలో ఆదిశగా గ్రామాలపై ముందస్తు జాగ్రత్త చర్యలపై చర్యలు తీసుకున్న దాఖలాలే మృగ్యంగా మారడం వైద్యశాఖ పరిస్థితికి అద్దంపట్టేదిగా ఉంది. కేవలం తాము ప్రభుత్వ ఉద్యోగులం అన్న ఆలోచనల్లో విధులకు హాజరువుతున్న కొంతమంది సిబ్బంది రైళ్ళరాకపోకలతో వారి విధుల హాజరు ఉంటుండడం గమనార్హం. వైద్యుల్లో కూడా పలువురు ఇదే కోవలో ఉద్యోగాలు చేస్తుండడం, ప్రయివేటుకు ఇస్తున్న కేటాయిస్తున్న సమయం పిహెచ్‌సిల్లో ఉండకపోవడంతో అందుబాటులో ఉన్న సిబ్బందే వైద్యసేవలను అందించే పరిస్థితి ఇంకనూ కొనసాగుతుండడం గుర్తించాల్సిన అంశం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి వైద్యపరంగా గడిచిన నాలుగైదేళ్ళుగా కొనసాగుతున్న సీజనల్ వ్యాధుల రికార్డులపై రివ్యూ నిర్వహించి తదనుగునంగా చర్యలు చేపట్టాలని మధిర ప్రజలు కోరుతున్నారు.

## చోరీ కేసును ఛేదించిన ఎస్సై



**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 08, ప్రభాతవార్త**

ఒడ్డుగూడెం గ్రామ శివారు సీతారామా కెనాల్ వద్ద బుధవారం జరిగిన చోరీ కేసును ఎస్సై షాహినా24 గంటలలో ఛేదించారు. ఈ విషయమై శుక్రవారం ఎస్సై షాహినా తెలియజేసిన వివరాల ప్రకారం తొట్టిపంపుగ్రామానికి చెందిన కొందరు యువకులు ఒడ్డుగూడెం గ్రామ శివారులో అనుమానాస్పదంగా తిరుగుతుండగాచాకచక్యంగా పట్టుకుని విచారించగా సెంట్రింగ్ ప్లేట్లను దొంగిలించినట్లు ఒప్పుకున్నారని తెలియజేశారు. వారి వద్దనుండి8 సెంట్రింగ్ ప్లేట్లను రికవరీ చేసి కోర్టుకు సరెండర్ చేయటం జరిగిందన్నారు. అంసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి -తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

వాహనదారులు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్‌ను కలిగి ఉండాలని ద్విచక్రవాహనం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని దుమ్ముగూడెం ఎస్సై పోటు గణేష్ యువతకు అవగాహన కల్పించారు. వాహన తనిఖీల్లో భాగంగా హెల్మెట్ ధరించని, ర్యాష్ డ్రైవింగ్, లైసెన్స్ లేని యువతకు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్ ఆవరణలో శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా యువతతో ఎస్సై మాట్లాడుతూ .. వాహనదారులు ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, సెకండ్ హ్యాండ్‌లో కొనుగోలు చేసిన వాహనాలను వారి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని యువతకు తెలిపారు. లేనిపక్షంలో చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# నేరాలు-దారుణాలు

## పట్టుబడిన 48 కిలోల గంజాయి



**ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్ ప్రబాతవార్త8:**

ఇల్లందు–కొత్తగూడెం ప్రదాన రహదారి సమ్మక్క గద్దల వద్ద ఏక్సైజ్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగ రెండు వేరువేరు వాహనాల్లో అక్రమంగతరలిస్తున్న 48కిలోల గంజాయి పట్టుబడినట్లు ఆసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండింటే తిరుపతి తెలిపారు. పక్క సమాచారం మేరకు శుక్రవారం తనిఖీలు నిర్వహిస్తుండగ మారితి కార్‌లో 43,కిలోలు, ద్విచక్రవాహనంలో 5 కిలోలఉ ఓడిసా నుంచి హైద్రాబాద్‌కు తరలిస్తున్నట్లు విచారణంలో వెల్లడైనట్లు తెలిపారు, దదీని విలువు రూ. 9లక్షల వరుకు ఉంటుందన్నారు. సమరేష్ సర్కార్, సంజీత్‌లను అదుపులోకి తీసుకోగా మరో వ్యక్తి పరారిలో ఉన్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఏక్సైజ్ సీఐ రామ్ ప్రసాద్, ఎస్ఐ సర్వేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

**ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్,ప్రబాతవార్త7:**



కుటుంబ కలహాలతో ఆటోడ్రైవర్ కమల్‌కుమూం(32) ఇంట్లో చీరతో ఉరివేసుకున్న సంఘటన శుక్రవారం మండలోని మొండితోగు పంచాయతీకటో వార్డులో చోటు చేసుకుంది. ఇంటో ఎవరులేని సమయంలో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. మూడు నెలల క్రితం మృతుడితల్లి ఆత్మహత్య చేసుకోగా అప్పటిని నుంచి తీవ్ర మనస్థాపానికి గురైనట్లు వాపోతున్నారు. అయితే తాను అత్మహత్య చేసకుంటున్నట్లు మృతుడి సెల్‌నుంచి మేసేజ్‌లు పెట్టినట్లు తెలుస్తుంది.

## కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టుకున్న వైరా పోలీసులు

**వైరా, సెప్టెంబర్ 08,ప్రభాతవార్త:**



వైరా మండలం దాచాపురం గ్రామం వద్ద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సీలేరు ప్రాంతంలోని మహారాష్ట్ర కు కారులో 87 కేజీల గంజాయిని తరలిస్తున్న విషయం తెలుసుకున్న వైరా ఎస్సై మేడా ప్రసాద్ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు అక్కడికి వెళ్లి కారును పట్టుకున్నారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని సుమారు రూ.17లక్షల గంజాయిని, ఒక షిఫ్ట్ డిజైర్ కారును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ నిందితుల్లో ఆంగోతు నాగరాజు, ధరావత్ క్రిష్ణ ఇద్దరు లాల్‌సింగ్‌తండా సూర్యాపేట జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. మరో ముగ్గురు నిందితులు సుమారు 25 కేజీల గంజాయి బ్యాగ్‌తో పరారయ్యారు. పట్టుబడ్డ వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించనున్నట్లు వైరా సిఐ సాగర్ తెలిపారు.

## వారం రోజుల పాటు విద్యుత్ సరఫరాలకు అంతరాయం

**భద్రాచలం ప్రభాతవార్త:**

భద్రాచలం విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి శనివారం నుండి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు భద్రాచలంలో అక్కడక్కడ కొన్ని ప్రాంతాలలో లో ఓల్టేజ్ సమస్య, నిత్యం జనసంద్రం ఉండే ప్రదేశాలలో ప్రమాదాలు జరగకుండా డ్యామేజ్ అయినటువంటి కరెంట్ వైర్లను తొలగించి వాటి స్థానంలో కొత్త వైరులు అమర్చే కార్యక్రమం శనివారం నుండి ఒక వారం రోజుల పాటు ఉంటుందని భద్రాచలం విద్యుత్ శాఖ తెలియజేశారు. శనివారం పాత మార్కెట్ ఏరియా, గొల్ల బజార్, సాయిబాబా టెంపుల్ ఏరియా, ముదిరాజ్ బజార్, ఎల్‌ఎఫ్ స్కూల్ బజార్, అంబసత్రం ఏరియా, ఓల్డ్ ఎల్ఐసీ బజార్ ఏరియాస్‌లో విద్యుత్ అంతరాయం కలుగుతుందని, కావున వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.




## పీవోను కలిసిన పద్మశ్రీఅవార్డు గ్రహీత సకినం

భద్రాచలం, ప్రభాతవార్త :



ప్రముఖ డోలి కళాకారుడు పద్మశ్రీఅవార్డు గ్రహీత సకినం రామచంద్రయ్య శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్‌ను తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందించారు. పీవో పద్మశ్రీ అవార్డు తీసుకున్న సకిం రామచంద్రయ్యను అభినందిస్తూ గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు అంతరించిపోకుండా కాపాడుకుంటూ పద్మశ్రీ అవార్డు పొందడం చాలా సంతోషకరమని, మీ కళలను నేటి తరానికి అందించి గిరిజన సంస్కృతిని కాపాడాలని, తప్పకుండా మీ యొక్క సేవలను నేటి తరానికి అందించే విధంగా కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు తెలిపారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీశీతారామ చంద్రస్వామి వారి ఆలయం వద్ద శుక్రవారం శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని సాయంత్రం దేవాలయం వద్ద ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమం విశేష ప్రసాద నివేదన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది గ్రామస్తులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## స్పెషల్ బెంచ్ లోక్‌అదాలత్ విజయవంతం

భద్రాచలం ప్రభాతవార్త:



భద్రాచలం జ్యూడిషల్ కోర్టు నందు నేషనల్ లోక్ అదాలత్‌ని పురస్కరించుకొని స్పెషల్ బెంచ్ లోక్ అదాలత్ ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ వవారి అధ్యక్షతన కక్షిదారులకి త్రాగు నీరు, పులిహోర ప్యాకెట్‌లు జడ్జి ఎం.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పంపిణీ చేశారు. లోక్ అదాలత్ ఆవశ్యకత గురించి జడ్జి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ లోక్ అదాలత్ శనివారం కూడా చేసుకోవవచ్చని వివరించారు. ప్రస్తుతం శుక్రవారం వరకు సుమారుగా రాజీ కేసులు 14, జరిమానా కేసులు 42, సమ్మర్ ట్రయల్ కేసులు(డ్రంకెన్ డ్రైవ్, ఈ పెట్టి కేసులు) 743, మెయింటనెన్స్ కేసు రాజీ 1 అయినట్లు జరిమానా నగదు కూడా రూ.372800 వసూళ్ల అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ దేవదానం అధ్యక్షులు, ఏపీపీ సాంబ దుర్గా బాయ్, లోక్ అదాలత్ మెంబర్ ఎస్.మల్లేష్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ లాయర్ బీ.శారద, టౌన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# విద్యార్థుల్లో విద్యాభివృద్ధికై ప్రత్యేక యాప్ రూపకల్పన

-కనీస సామర్థ్యాలను వెలికితీసేందుకు ప్రిన్సిపల్, హెచ్‌ఎంలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం, ప్రభాతవార్త :





పంటలు పండించే రైతు విత్తనాలు చల్లి మొక్కలు అయినా తరువాత వాటికి నీరు పోసి అవి ఎదగడానికి ఎంత జాగ్రత్తలు తీసుకుంటాడో అలాగే గిరిజన విద్యార్థిణి, విద్యార్థులు కనీస సామర్థ్యాలను అంచనా వేసి వెలికి తీసి పిల్లల విద్యాభివృద్ధికి కూడా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు ప్రణాళికలు ఒక యాప్ ద్వారా రూపొందించినట్లు దానిని సంబంధిత గురుకులం ప్రిన్సిపాల్, హెచ్‌ఎంలు ఉపాద్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థుల యొక్క బేసిక్ లెవెల్ ఎంత వరకు ఉందో తెలుసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గురుకులం పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల ప్రిన్సిపాల్, హెచ్‌ఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థుల యొక్క కనీస సామర్థ్యాలను అంచనా కార్యక్రమం నిర్వహణపై ఆయన పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. 2021 సర్వే ప్రకారం ప్రబలడం వలన గురుకులం, గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల యొక్క చదువనేది చాలా వెనుకబడి పోయిందని, అయినా సాధ్యమైనంత వరకు పిల్లల యొక్క చదువు కొరకు ఉపాధ్యాయులు వివిధ రకాల పద్ధతులలో వారిని చదువుపై మక్కువ కలిగించారని, అయినా కొన్ని చోట్ల ముఖ్యంగా మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదువుతన్న పిల్లలు అక్షాలు చదవడంలో చాలా తడబడుతున్నారని, వారి కోసమే ఈ యొక్క కార్యక్రమం రూపొందించడం జరిగిందని, అందుకు సంబంధించి హెచ్.ఎంలు, గురుకులం ప్రిన్సిపాల్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఒక్కొక్క ఉపాధ్యాయుడు 50 మంది పిల్లలను మీకు కేటాయించిన పాఠశాలలకు వెళ్ళి ఆరుబయట బ్లాక్ బోర్డు వేయించి ఒక్కొక్కరిని పిలిచి యాప్‌లో చూపిన విధంగా లెటర్స్, పేరా, స్టోరీలు అలాగే ప్రపంచంకు సంబందించిన అంశాలను ఒక్కొక్కటిగా పిల్లలకు నేర్పించి వారు ఏ స్థాయి వరకు ఉన్నది సంబంధిత యాప్‌లో పొందుపరచాలని అన్నారు. బాలబాలికలు తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీష్, గణితం, సబ్జెక్టులపై ఉన్న అంశాలను చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని అన్నారు. ముందుగా పిల్లల యొక్క మానసిక స్థితి ఎలా ఉన్నది .. ప్రతి ఉపాధ్యాయుడు తెలుసుకోవాలని, ఓఉవారీ దినచర్యగురించి కరెక్ట్‌గా చెప్పేటట్టు ఉండాలని, అలాగే అక్షరాలు కూడా గుర్తించే విధంగా చూడాలన్నారు. ప్రతి విద్యార్థి ఐదు అంశాలలో తప్పనిసరిగా గుర్తించే విధంగా చూడాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఐదు అంశాలలో తప్పనిసరిగా గుర్తుంచుకుని చెప్పే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు పిల్లవాళ్ళతో స్నేహభావంగా ఉంటూ వారికి నచ్చచెప్పి ఈ యొక్క పాఠ్యాంశాలను తెలియజేయాలని అన్నారు. భవిష్యత్తులో గిరిజన పిల్లలు విద్య అనేది అభివృద్ధి పరుచుకోవడానికి ఇదొక మంచి అవకాశం అని దీనిని సంబంధిత ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా వచ్చే సోమవారం నుండి బుధవారం వరకు విద్యార్థులు కనీస సామర్థ్యాల అంచనా కార్యక్రమం విజయవంతం అయ్యే విధంగా చూడాలని అన్నారు. అలాగే 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థుల కొరకు సబ్జెక్టుల వారీగా 100 రోజుల చదువుకు సంబందించిన ప్రణాళిక రూపొందించాలని, గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ సూచనల మేరకు ఏ సబ్జెక్టుకు మనం ప్రణాళికలు పంపిస్తామో దానికి సంబంధించిన మెటీరియల్ కమీషనర్ నుండి మనకు సరఫరా అవుతున్నందున 10వ తరగతి పిల్లలకు తప్పనిసరిగా ఈ వంద రోజుల ప్రణాళికలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని వారి యొక్క విద్యను అభివృద్ధి పరిచే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఈ క్రమంలో ఏపీవో జనరల్ ఇంచార్జ ఆర్సీవో గురుకులం డేవిడ్‌రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, జీసీడీవో అలివేలు మంగతాయారు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ గల విద్యార్థిలకు భద్రాద్రి కెనరా బ్యాంకు చేయూత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీలో భాగంగా భద్రాచలం డివిజన్‌లో ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభను చాటుతున్న విద్యార్థులకు కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో కెనరా విద్యాజ్యోతి స్కీం కింద స్కాలర్ షిప్‌లను అందించేందుకు ఆరుగురు విద్యార్థులను ఎంపిక చేసినట్లు భద్రాద్రి కెనరా బ్యాంకు మేనేజర్ డీ.బాలకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం డివిజన్‌లోని దుమ్ముగూడెం మండలంలో బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాల, ఎస్‌ఎన్‌ఏఎం ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆరుగురు విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. స్వచ్ఛ విద్యాలయ పురస్కార విభాగంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానం సాదించి యూనెసెఫ్ రికార్డుల్లో నమోదైన దుమ్ముగూడెం మండలంలోని బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 2022 -2023 విద్యాసంవత్సరంలో 5 నుండి 7వ తరగతిలో టాపర్‌గా నిలిచిన పీ.దీపాన్విత, కే.నాగవైష్ణవి, కే.శ్రీవర్షిణిలకు ఒక్కొక్కరికి రూ.2500ల చొప్పున స్కాలర్‌షిప్‌లు అందివ్వనున్నారు. ఎస్‌ఎన్‌ఏఎం నర్సాపురం ఉన్నత పాఠశాలలో 8 నుండి 10వ తరగతుల్లో టాపర్‌గా నిలిచిన విద్యార్థులు జే.సమీరాసింహాని, పీ.రాధిక, జే.అనూషలకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున స్కాలర్‌షిప్‌తో పాటు అవార్డుతో ఈ నెల 11వ తేదీన సోమవారం వారికి అందజేసి సత్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. కెనరా బ్యాంకు ద్వారా అందించే ఈ కార్యక్రమానికి విద్యార్థులతో పాటు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాకమిటీ సభ్యులు, గ్రామసర్పంచ్‌లు, గ్రామపాలకవర్గం పాల్గొనాలని మేనేజర్ డీ.బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# ప్రతి విద్యార్థి కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదు

## -రిటైర్డ్ కమీషనర్ డి.చక్రపాణి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎన్‌ఎస్‌ఎస్, ప్రిన్సిపల్ జీ.చీన్యా ఆధ్వర్యంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ సీహెచ్ నాగేశ్వరరావు అధ్యక్షతన బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, రిటైర్డ్ కమీషనర్ డి.చక్రపాణిల ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ కళాశాల విద్యార్థులకు ప్రేరణ తరగుతులు నిర్వహించారు. డీ.చక్రపాణి మాట్లాడుతూ .. ప్రతి విద్యార్థి కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని ప్రతి రోజు క్రమం తప్పకుండా ఇంగ్లీష్ పేపర్, తెలుగు పేపర్, రెండు పేపర్లను రోజుకు రెండు గంటలు, తగ్గకుండా చదవాలని సూచించారు. ప్రతి రోజు 6 గంటలకు స్టడీ అవర్ ఇంటి దగ్గర చదవాలని, ప్రతి విద్యార్థి తన దేశం, రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామపంచాయతీ, గ్రామంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, చెడు వ్యసనాలకు బాసిన కాకుండా ఉండాలని కోరారు. గంజాయి, మత్తు, పదార్థాలు డ్రగ్స్ అలవాటు పడకుండా సమాజపు పురోభివృద్ధికి తోడ్పడడాలని క్రమశిక్షణతో మెలిగినట్లుగా అయితే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని, విద్యార్థులు పలు అంశాలపైన అవగాహన కల్పించారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ సీ.హెచ్.నాగేశ్వరరావు మాట్లాడుతూ .. విద్యార్థి క్రమం తప్పకుండా కళాశాలలకు హాజరైనట్లయితే ఉన్నత స్థాయికి ఎదురుతారని, తల్లిదండ్రులను, గురువులులను గౌరవించాలని మనకు విచ్చేసిన రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చక్రపాణి ఏ స్థాయిలో ఉన్నారో మీరు కూడా కష్టపడి చదివితే ఆ స్థాయికి చేరుకుంటారని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఎస్.ఎస్.కుమార్ కొండా ముకుందం, పీవీవీఎస్ఎన్ మూర్తి, ఎన్ఎస్‌పీవో జీ.శ్రీనివాస్, సాహితీ జరీనా భాను, నరేష్, శివ, రేష్మా, శ్రీలత, లక్ష్మీ దీపిక, నాన్ టీచింగ్, స్టాఫ్ ఉమా, లక్ష్మయ్య, గోరిమ మున్ని, విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 11న మధిరలో మంత్రి పువ్వాడ పర్యటన

**-భారీ ర్యాలీతో మధిరలో బహిరంగసభ**

మధిర,సెప్టెంబర్8(ప్రభాతవార్త)

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మధిర నియోజకవర్గ ఎన్నికల పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహిస్తున్న పువ్వాడఅజయ్‌కుమార్ ఈనెల 11న సోమవారం మధిరలో పర్యటించనున్నట్లు జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ తెలిపారు. శుక్రవారం ఆయన మధిరలోని పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకులు,కార్యకర్తలు, పార్టీ స్థానికసంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో



బిఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంను ఈనెల 11న మంత్రి పువ్వాడ నాయకత్వంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. సోమవారం సిరిపురం గ్రామం నుండి బహిరంగసభ వేదిక మార్కెట్‌యార్డ్ వరకు భారీ మోటార్‌సైకిల్‌ర్యాలీని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమా నికి మంత్రితో పాటు మాజీ ఎమ్మెల్యే కొండబాలకోటేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతామధు, ఎంపి నామానాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజురవిచంద్ర, బండిపార్థ సారధిరెడ్డిలతో పాటు పలువురు ముఖ్యనాయకులు హాజరుకానున్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి ఈసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసమావే శంలో పలువురు మండల,పట్టణ బాధ్యులు ఉన్నారు.





## తహాసిల్దార్‌కు అంగన్‌వాడీల సమ్మె నోటీసు



ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 08

మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల్లో గల అంగన్‌వాడీ టీచర్లు అండ్ హెల్పర్లు ఈ నెల 11 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లుగా తాసిల్దార్‌కు శుక్రవారం సమ్మె నోటీసు ఇచ్చారు.అంగన్‌వాడీ టీచర్లను రెగ్యులర్ చేయాలని, రిటైర్డు వయస్సు 60 సంవత్సరాలు చేయాలని, రిటైర్డు బెనిఫిట్స్ కింద అంగన్‌వాడీ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాకు 5 లక్షలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు జీఓను అమలు చేయాలని జిఓ 14, 19, 8లనుసవరించాలని డిమాండ్ చేస్తూ సిఐటీయూ పిలుపు మేరకు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె చేయనున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2018లో కేంద్ర ప్రభుత్వం పెంచిన టీచర్లకు రూ.1500, హెల్పర్లకు 750 రాష్ట్ర ప్రభుత్వం ఏరియర్స్‌తఓ కలిపి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలను ప్రయివేటు స్కూల్లో చేర్చుకోకుండా నిరోధించాలని, ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలతో పాటుగా అంగన్‌వాడీలకఉ కూడా సెలవులు ప్రకటించాలని కోరారు. 2017 నుంచి టిఎ, డిఎ, ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకుల రాయల విజయలక్ష్మి, చేబ్రోలు ఉష, రావన సునీత, మర్రకట్ల మరియమ్మ, మారుతి నాగలక్ష్మి, ఆయాలు నాగమణి, సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికి గృహలక్ష్మిని అందించాలి

మధిర,సెప్టెంబర్8(ప్రభాతవార్త)

మండల పరిధిలో గృహలక్ష్మి పథకం కింద ఇండ్ల నిర్మాణాలకోసం దరకాస్తు చేసుకున్న పేదలందరికి పథకాన్ని వర్తింపచేయాలని డిమాండ్‌చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపిడివో కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించారు. మండల కార్యదర్శి మందాసైదులు మాట్లాడుతూ మండలంలో 5వేలకు మందికి పైగా అర్హులైన పేదలబ్ధిదారులున్నారని, కేవలం ఐదువందల యూనిట్లను మాత్రమే కేటాయించడం జరిగిందని చెప్పడం ఎంతవరకు సరైందని ప్రశ్నించారు. తొమ్మిదిన్నరేళ్ళుగా రాష్ట్రప్రభుత్వం డబుల్‌బెడ్ రూం ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందని, దానిని మరిచిపోయేందుకు గృహలక్ష్మిపథకాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ఎన్నికల్లో లబ్దిపొందాలని చూస్తున్నదని విమర్శించారు. గ్రామాలలో అధికారపార్టీ నాయకులు పథకాల పేరుతో ప్రజలకు అబద్దాలను చెపుతూ మభ్యపెడుతున్నారని



అన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతి పథకంలో పారదర్శకత ఉండేలా చూడాలని, అర్హులందరికి అవి అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేసారు. నాయకులు ఫణీంద్రకుమారి, వజ్రాణపుమధు,మద్దాలప్రభాకర్, వడకంటిమురళి, విల్సన్,శ్రీరాములు, పుచ్చకాయల కిశోర్, వెంకటనర్సయ్య తదితరులున్నారు.

## ఇంటికి వదిలి వేరే ప్రాంతాలకు వెళ్లే వారు పోలీసు వారికి సమాచారం అందించాలి

**ఏఎస్పీ పారితోష్ పంకజ్**

భద్రాచలం ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఐపిఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే ప్రజలు 8712682106 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా వారి పూర్తి వివరాలు, కాంటాక్ట్ నెంబర్, ఏ రోజు నుండి ఏరోజు వరకు ఊరికి వెళ్తున్నారో, గూగుల్ లోకేషన్‌ను పంపించడం ద్వారా ఆ పరిసర ప్రాంతాల్లో పోలీసు బీట్



పెట్రోలింగ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని భద్రాచలం ఏఎస్‌పీ పారితోష్ పంకజ్ ఐపీఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. భద్రాచలం రాష్ట్ర సరిహద్దులలో ఉన్నందున దొంగతనాలను అరికట్టడంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. సాధ్యమైనంతవరకు విలువైన వస్తువులను, ఆభరణాలను తమ ఇండ్లలో ఎట్టి పరిస్థితుల్లో వదిలి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కావున దూర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు వారికి సమాచారం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ్



ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 08

మండల పరిధిలోని రావినూతల అంగన్‌వాడీ కేంద్రం 4లో పోషణ మాసం సందర్భంగా పోషణ్ పక్వాడ్ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎసిడిపిఓ వీరభద్రమ్మ, రమాదేవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ టీచర్ శివ నాగేంద్ర మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పుట్టిన పిల్లలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. మహిళలకు, కిశోర బాలికలకు రక్తహీనత గురించి వివరించారు అంగన్ వాడికి వచ్చేపిల్లలకు ప్రతి రెండు గంటలకు ఒక సారి ఆహారం ఇవ్వాలని, అలాగే బాలామృతం కూడా అందించడం వల్ల పిల్లలు సాధారణ బరువు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ కె.సునీత,ఆయా పార్వతి, గర్భిణులు, బాలికలతల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలి

**- పీస్ కమిటీ మీటింగ్‌లో**

**ఏఎస్పీ పారితోష్ పంకజ్**

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ వినీత్ జి. ఐపిఎస్ సూచనల మేరకు భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో భద్రాచలంలోని ఏఎస్పీ కార్యాలయం నందు విశ్వహిందూ పరిషత్తు, బజరంగ్ దళ్, గో సంరక్షణ సమితి, భద్రాచలం ముస్లిం జమాత్ కమిటీ సభ్యులతో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. రాబోయే గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని శాంతియుతంగా నిర్వహించుకోవడానికి తగిన సలహాలు,



సూచనలు పరిగణలోనికి తీసుకుంటూ ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండ ముందస్తు జాగ్రత్తలు చర్యల గురించి చర్చించడం జరిగింది. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని ఏఎస్పీ సూచించారు. వచ్చే గణేష్ ఉత్సవాలలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై చర్చించారు. ఈ సమావేశంలో



భద్రాచలం సీఐ నాగరాజు, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, పట్టణ ఎస్ఐలు మధు ప్రసాద్, పీవీఎన్ రావు, విజయలక్ష్మిలు, బజరంగ్ దళ్ అజయ్‌కుమార్, విశ్వహిందూ పరిషత్ సిద్దార్థ మేకల, గోరక్షణ సమితి మణికంఠ, భద్రాచలం ముస్లిం జమాత్ కమిటీ సభ్యులు హలీం ఖాన్, మునాఫ్, షాఫి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందచేసిన బొమ్మెర

మధిర,సెప్టెంబర్8(ప్రభాతవార్త)



మండల పరిధిలోని మహాదేవపురం గ్రామానికి చెందిన కోర్లకోటేశ్వరరమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధినుండి మంత్రి హరీష్‌రావు సిఫార్సుతో మంజూరైన రూ.29వేల చెక్కును బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మెరరామ్మూర్తి శుక్రవారం స్వయంగా లబ్ధిదారురాలికి అందచేసారు. ఈకార్యక్రమంలో బొబ్బిళ్ళపాటిబాబూరావు, పగిడిపల్లివినోద్, శివరాం,చేకూరినరేష్, వేల్పుల అరవింద్ తదితరులున్నారు.

# అభివృద్ధి పథంలో పర్ణశాల పంచాయతీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

పర్ణశాల పంచాయతీలో ఉన్న అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నట్లు పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి తెలిపారు. పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలోని గోవిందాపురం గ్రామంలో కంగాల భద్రయ్య ఇంటి నుండి ఎంపీటీసీ తెల్లం భీమరాజు ఇంటి వరకు రూ.9లక్షల నిధులతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు స్థానిక సర్పంచ్ తెల్లం వరలక్ష్మి శంఖుస్థాపన ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ .. జిల్లా నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతి గ్రామపంచాయతీకి రూ.10లక్షల నిధులు కేటాయిస్తామని ప్రకటించారని, అందులో భాగంగా ఆ నిధుల నుండి ఈ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఎంతో ప్రాచీన చరిత్ర కలిగిన ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల అభివృద్ధిపై ఉన్నతాధికా రులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి ప్రత్యేక



నిధులను కేటాయించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఖాదర్‌బాబు, వార్డు మెంబర్ సవలం జయమ్మ, మాజీ ఉపసర్పంచ్ సవలం భద్రయ్య, గ్రామపెద్దలు తెల్లం సమ్మయ్య, నాగేశ్వరరావు, తెల్లం నర్సింహారావు, కంగాల భద్రయ్య పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ దశల వారీగా ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తాం

**- గృహలక్ష్మీ పథకం కింద 3 వేల మందికి రూ.3 లక్షల చొప్పున ఇస్తాం**

**- త్వరలోనే వారికి ప్రభుత్వం సహాయం అందిస్తుంది**

**- విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*



జిల్లాకేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదవారికి దశల వారీగా ఇళ్ల స్థలాలను పంపిణీ చేస్తామని, ఈ కార్యక్రమం వారం రోజుల్లోనే మొదలవుతుందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే పాత కొత్తగూడెంలోని డబుల్‌బెడ్‌రూం స్థలాల పక్కన స్థలం కూడా చూడటం జరిగిందని, ఇప్పటికే అధికారులు లే అవుట్ కూడా చూస్తున్నారని, మొదటిగా సుమారు వెయ్యి మందికి స్థలాల పట్టాలిస్తామన్నారు. గృహలక్ష్మీ పథకం కింద ఇంటి స్థలాలు ఉండి ఇల్లు కట్టుకోలేని వారికి సుమారు 3 వేల మందికి ఒక్కొరికి రూ.3 లక్షల చొప్పున ఇస్తామని, ఇప్పటికే సర్వే జరిగి లిస్టు కూడా వచ్చిందని, త్వరలోనే వారికి కూడా ప్రభుత్వం సహాయం అందిస్తుందని, కొన్ని ఏరియాల్లో షెడ్యూల్ ఏరియా ప్రాంతం ఉందని, ఇక్కడ కొంత ఇబ్బంది ఉందని, అయినా వారికి కూడా సహాయం అందేలా చూస్తామన్నారు. సింగరేణి ఓపెన్‌కాస్ట్ వల్ల ఆ ప్రాంతాల దగ్గర మాయాబజార్, వనమా నగర్ కాలనీ, ఎస్‌ఆర్‌టీ కాలనీ, క్వార్టర్స్‌లో నివసిస్తున్న వారిని ఇతర ప్రాంతాల్లోకి వెళ్లాలని సింగరేణి సంస్థ ఆదేశించడం జరిగిందని చెప్పారు. సుమారు 300 మందికి స్థలాలను ఇవ్వడం జరుగుతుందని, స్థలాలను ఇవ్వడమే కాకుండా వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కలగజేస్తామని, రోడ్లు, డ్రైన్లు, కరెంట్, మంచినీరు కల్పిస్తామని, ఇది కూడా పది రోజుల్లోనే కార్యక్రమం చేస్తామన్నారు. పూర్తిగా గిరిజన ప్రాంతమైన బంగారుజాల దగ్గర బ్రిడ్జి నిర్మాణానికి రూ.13 కోట్లు మంజూరు చేశామని, ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఎక్కడా లేని విధంగా పాల్వంచ, కొత్తగూడెం మున్సిపాలిటీలకే ఒకేసారి రూ.215 కోట్లు మంజూరు చేశామని, పనులు కూడా ప్రారంభమయ్యాయని, కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి దూసుకుపోయేందుకు సాయశక్తులా పనిచేస్తున్నానన్నారు.

# రైతాంగాన్ని మోసం చేయడంలో పోటీ పడుతున్న మోడీ, కేసీఆర్

**- బీమా పేరుతో కార్పోరేట్లకు రూ.57 వేల కోట్లు దోచిపెట్టిన కేంద్రం**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*



దేశ రైతాంగాన్ని మోసం చేయడంలో పీఎం మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌లు పోటీ పడుతున్నారని, ఇలాంటి రైతు వ్యతిరేకులను గద్దె దించితేనే రైతాంగానికి న్యాయం జరుగుతుందని, వ్యవసాయ రంగం పరీక్షించబడుతుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌లు ఆరోపించారు. సంయుకనత కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా శుక్రవారం శేషగిరిభవన్‌లో జరిగిన జిల్లా స్థాయి రైతు సదస్సులో వారు మట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో వ్యవసాయ రంగం బతకాలంటే బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలను గద్దె దించేందుకు కార్మికులు, కర్షకులు సిద్ధం కావాలన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సంస్కరణల పేరుతో అదానీ, అంబానీ లాంటి కుబేరులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే కుట్రలకు పూనుకుందన్నారు. సబ్సిడీలలో భారీగా కోతలు విధిస్తూ భవిష్యత్తులో పూర్తిగా ఈ సబ్సిడీలను ఎత్తివేసి రైతులను నట్టేట ముంచి కార్పోరేట్ శక్తుల ఊతం ఇస్తున్నారని అన్నారు. రైతుబంధు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మోసానికి పాలనపడుతుండగా అదే బాటలో మోడీ సైతం ఎకరాకు ఆరు వేల రూపాయలంటూ రైతులను మభ్యపెట్టి మరోసారి గద్దె ఎక్కే కుట్రలు చేస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతుబంధు పథకాలు కేవలం భూస్వాముల ఖజానాను నింపేందుకే ఉపయోగపడుతున్నాయని, సన్న చిన్నకారు రైతులకు, కౌలు రైతులకు ఈ పథకాలు మేలు చేయడం లేదని అన్నారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెచ్చెల రంగారెడ్డి, మండల వెంకన్న, మామిడాల బిక్షపతి, చంద్ర నరేంద్రకుమార్, అన్నవరపు సత్యనారాయణ, కల్లూరి కిషోర్, కందగట్ల సురేందర్, బానోత్ ఊక్లా నాయక్, సాబీర్‌పాషా, అన్నవరపు కనకయ్య, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ముత్యాల విశ్వనాథం, ఎల్.విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఆడబిడ్డకు రూ.500కే గ్యాస్ సిలిండర్

**- చేయూత పెన్షన్ ప్రతీ నెల రూ.4 వేలు**

**- గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ఎడవల్లి**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతీ ఆడబిడ్డకు గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇవ్వడం జరుగుతుందని, అదే విధంగా చేయూత పెన్షన్ కింద రూ.4 వేలు అందిస్తామని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 16,19,20 వార్డుల్లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యం వచ్చిన వెంటనే ప్రజలకు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంది వివరించారు. కరపత్రాలు పంచారు. బీఆర్‌ఎస్ కేవలం మాటలకు మాత్రమే పరిమితం తప్ప చేతలు లేవని, ప్రజల గోడు పట్టించుకోని ప్రభుత్వం వద్దు కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని అన్నారు. భూమిలేని నిరుపేదలకు ప్రతీ ఏడాది రూ.12 వేలు అందిస్తుందని, ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షలు సహాయం, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, సకినాల వెంకటేశ్వరరావు, పల్లపు వెంకటేశ్వర్లు, కొప్పుల రమేష్, శనగ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కన్వేయన్స్ డ్రైవర్లకు 3 నెలలు జీతాలు వెంటనే చెల్లించాలి

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*

కన్వేయన్స్ డ్రైవర్లకు 3 నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సీఐటీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గిద్లశ్యాం డిమాండ్ చేశారు. సీపీఎంఫ్ విషయంలో సింగరేణి యాజమాన్యం ప్రతీ నెలా బిల్లులో కట్ చేయడం జరుగుతుందని చెప్పడంతోటే ఓనర్లు అందరూ గత మూడు నెలలుగా బిల్లులు పెట్ట అటు ఓనర్లకు ఇటు డ్రైవర్లకు ఇబ్బందులు జరుగుతున్నాయని, వెహికిల్‌లో డీజిల్ పోయించడానికి డబ్బులు ఉన్నాయి కంటిన్యూగా తిరుగుతున్నాయా కానీ ప్రతీ నెలా జీతం వస్తే కానీ ఇల్లు గడవని పరిస్థితిలో ఉన్న డ్రైవర్లకు మాత్రం జీతం ఇవ్వడం లేదని అన్నారు. కనీసం ఒక నెలకు రూ.10 వేలు ఇచ్చినా దేనికైనా ఒకదానికి ఉపయోగపడతాయని, మూడు నెలలుగా ఇవ్వకుండా తమను మరింత ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు.






# నూతనంగా ఎన్నికైన వారికి ఎడవల్లి సన్మానం

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం నియోజకవర్గం డీసీసీ అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో నూతన పట్టణ, మండల కాంగ్రెస్ కమిటీని విడుదల చేశారు. ఇందులో భాగంగా పట్టణ అద్యక్షుడిగా బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడిగా నూకల రంగారావు, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడుగా సకినాల వెంకటేశ్వరరావు, చుంచుపల్లి మండల అధ్యక్షుడిగా ఆంతోటి పాల్, పాల్వంచ మండల అధ్యక్షుడిగా కొండం వెంకన్నగౌడ్‌లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ సమక్షంలో వారికి సన్మానం జరిగింది. శాలువ కప్పి సత్కరించి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, పల్లపు వెంకటేశ్వర్లు, ఏలూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లు పద్మ ఇంట ఘనంగా వరలక్ష్మీ వ్రతం

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*



జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు, శ్రీనగర్‌కాలనీ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతం ఏర్పాటు చేసుకున్నారు. స్థానిక మహిళలు అధిక సంఖ్యలో ఈ వ్రత పూజలో పాల్గొన్నారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. పసుపు, కుంకుమ, పూలు, ఇతర వస్తువులతో ప్రత్యేకంగా అలకరించి అమ్మవారిని కొలువుదీర్చారు. తొమ్మిది రకాల ప్రసాదాలు తయారు చేసి అమ్మవారికి చీరాసారె పెట్టారు. అనంతరం మహిళలకు వాయినాలు ఇచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొల్లు పావని, నాగమణి, జయమ్మ, శైలజ, పద్మ, లావణ్య, శిరీష, వాణి, శకుంతల, ఉమ, రాణి, హంపీ, సోనాక్షిలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మె

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*




విద్యాశాఖలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్దతిలో సుమారు 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పర్మినెంట్ చేయాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న దీక్ష 8వ రోజుకు చేరుకుంది. కాంట్రాక్టు, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్, రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, నిత్యావసర వస్తువుల ధరలు అనుగుణంగా వేతనాలు పెంచాలని, జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షలకు పలువురు మద్దతు తెలిపారు. విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్న డీపీవో స్టాఫ్, ఎంఐఎస్ సీవోలు, సీసీవోఎస్, సీఆర్‌పీలు, ఈఆర్‌పీఎస్, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్స్, మెసెంజర్స్, కేజీబీవీ, యూఆర్‌ఎస్ (టీచింగ్, నాన్ టీచింగ్) సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, అంత వరకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# మెచ్చా చొరవతో హైలెవల్ బ్రిడ్జి, రహదారి సౌకర్యం

## సీఎం కేసీఆర్, మెచ్చా చిత్రపటాలకు క్షీరాభిషేకం

*ములకలపల్లి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :*

మారుమూల ఆదివాసీ గ్రామాల కల నెరవేరింది. ఎన్నో ఏళ్లుగా రహదారి, హైలెవల్ వంతెన లేక ఇబ్బందులు పడుతున్న కొత్త జిన్నెలగూడెం, ముత్యాలంపాడు గ్రామాల ప్రజలకు ఎమ్మెల్యే మెచ్చా ఇచ్చిన హామీ మేరకు హైలెవల్ వంతెన ఏర్పాటు చేయడంతో పాటు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించడంతో ఆయా గ్రామాల ప్రజలు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ అభిమానం చాటుకున్నారు. జిన్నెలగూడెం రాచన్నగూడెం రోడ్డు నిర్మాణానికి రూ.1.12కోట్లు, ముత్యాలంపాడు హైలెవల్ బ్రిడ్జికి రూ.5.25కోట్లు నిధులు మంజూరు చేయడంతో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాలంపాడు సర్పంచ్ కుంజా నాగమణి, బీఆర్ఎస్



మండల నాయకులు పామర్తి వెంకటేశ్వరరావు, కోమళ్ల దుర్గాప్రసాద్, కుంజా రాంబాబు, కర్నాటి రమేష్, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు తాటి ప్రవీణ్, బైటి పొట్టి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డు రవీందర్

# ఆత్మకు శాంతి చేకూరాలి

**- బీఎస్పీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**




కొత్తగూడెం, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నయవంచకపాలన సాగిస్తుందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. హోంగార్డు రవీందర్ ఆత్మకు వాంతి చేకూరాలని కోరుతూ బీఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బస్టాండ్ నుంచి ప్రారంభమై పోస్టాఫీస్ సెంటర్ మీదుగా స్థానిక అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్ మాట్లాడుతూ... రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో జీతం డబ్బుల కోసమని వెల్లిన హోంగార్డు రవీందర్ మన స్థాపానికి గురై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు తెలిపారు. సంపన్న రాష్ట్రమని చెప్పుకునే తెలంగాణలో హోంగార్డులకు సైతం సకాలంలో జీతాలు చెల్లించలేని దౌర్భాగ్యస్థితిలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, మాలోత్ వీరు నాయక్, శనిగరపు నిరంజన్ కుమార్, కవిత, కౌశల్య పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆంతోటి పాల్

**చుంచుపల్లి, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ చుంచుపల్లి మండల అధ్యక్షుడిగా ఆంతోటి పాల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శనగ లక్ష్మణ్ పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు.



## మండల ఆర్యవైశ్య పెద్ద బుచ్చేశ్వరరావు మృతి

**చుంచుపల్లి, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:** మండల ఆర్యవైశ్య పెద్దలు అత్తులూరి బుచ్చేశ్వరరావు శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్యవైశ్య ప్రముఖులు, మండల నాయకులు సంతాపం తెలిపారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# మెగా జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

*సుజాతనగర్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*



సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డలోని అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కాలేజీలో ఈ నెల 11వ తేదీన నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించనున్న జాబ్‌మేలా పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల శుక్రవారం నాడు ఛాంబర్‌లో ఆవిష్కరించారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేలాను నిరుద్యోగ యువత యువకులు ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. 40 కంపెనీలు పాల్గొంటారని, దాదాపు 200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సీతారాం ప్రసాద్, చిరంజీవి రమేష్ శ్రీకాంత్, బాబురావు, సైదయ్య, లక్పతిలు పాల్గొన్నారు.

## కోతులదాడిలో గాయపడ్డ మహిళను పరామర్శించిన వగ్గెల పూజ

*ములకలపల్లి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :*



ములకలపల్లి విజయపురి కాలనీకి చెందిన మాజీ దమ్మపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ వార్డు మెంబర్ చిర్రా భద్రమ్మపై ఇటీవల కోతులు దాడిచేయడంతో ఆమెను కాంగ్రెస్ టీపీసీసీ సభ్యురాలు వగ్గెల పూజ శుక్రవారం పరామర్శించారు. పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బూసి పాండురంగ, మండల నాయకులు బాబా, పాలకుర్తి రవి, ఎస్‌కె.జాహర్, వగ్గెల భద్రం, గుంటూరు సాయిరాం, షేక్ బషీర్, గ్రామస్థులు ఉన్నారు.




# మానవ అక్రమ రవాణా నివారణకై పోలీస్

*పాల్వంచ, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*

మానవ అక్రమ రవాణా నివారణకై పోలీస్ అనే నినాదంతో స్థానిక నవభారత్ పబ్లిక్ స్కూల్‌లో 8వ టీం, ఏహెచ్‌టీయూ పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మానవ అక్రమ రవాణా, ఆడపిల్లలపై వేదింపులు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై నిర్వహించిన ప్రోగ్రాంలో షీ టీం సబ్ ఇన్‌స్పెక్టర్ రమాదేవి, ఏహెచ్‌టీయూ ఎస్సై శ్రీనివాసరావులు పాల్గొని విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. హెచ్‌సీ నాగయ్య, కానిస్టేబుల్ రాంబాబు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఆరోగ్యమాత పుట్టినరోజు వేడుకలు

*పాల్వంచ, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణంలోని ఆరోగ్యమాత పుణ్యక్షేత్రంలో ఘనంగా ఆరోగ్యమాత పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణలు పాల్గొని భక్తులకు ప్రజలకు అందరికీ ఆరోగ్యమాత పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బిషప్ ఉడుముల బాల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ జయరాజ్, ఫాదర్ కెవిన్, యేసు బాలు, రాజు, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు స్టీవెన్ లాజరస్ ప్రభాకర్, ఆనియల్పంస, వెంకటరత్నం, రామారావు, గుర్రం రవి, డిజార్జ్ కే ప్రకాష్, జి. శ్రీనివాస్, వీరయ్య, కిరణ్, థామస్, సంతోష్, జూడ్ ఆంతోటిన, ఫ్రాన్సిస్ సంతోష్, కిరణ్‌లు పాల్గొన్నారు.

## రహదారిని వెంటనే మరమ్మతులు చేయించాలి

*పాల్వంచ, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:*



నియోజకవర్గంలోని పాల్వంచ నుంచి పాండురంగాపురం పోయే ప్రధాన రహదారి అత్యంత దారుణంగా ఏర్పడి ఎన్నో ప్రమాదాలకు చోటు చేసుకుంటున్నాయని, అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీలు ఆస్పత్రులకు వెళ్లాలన్ని అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితులు లేవని జనసేన నియోజకవర్గ ఇంచార్జి వేముల కార్తీక్ అన్నారు. కేటీపీఎస్ యాజమాన్యం మున్సిపాలిటీ వారు కూడా ఇది మీరంటే మీది అనుకూంటు ఈ రోడ్డుని పట్టించుకనే పరిస్థితి లేదని స్థానికులు తెలియజేస్తున్నారని, ఈ రోడ్డును ప్రభుత్వం త్వరగా మరమ్మతులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓలపల్లి రాంబాబు, గజ్జల సంపత్‌రాం వర్మ, ముత్యాల వీర బ్రహ్మం, దేవా గౌడ్, భాస్కర్, వేణు పవన్, మల్లికార్జున్, సాయి, శిశు, మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**- ఈ నెల 15న పరీక్ష నిర్వహణ**
**- హాజరుకానున్న 8,717 మంది అభ్యర్థులు**
**- అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్ రాంబాబు**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:

టీచర్స్ ఎలిజిబులిటీ టెస్టు (టెట్) పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న టెట్ పరీక్ష నిర్వహణపై విద్యా, వైద్య, పోలీస్, పంచాయతీ, మున్సిపల్, మిషన్ భగీరథ, విద్యుత్, ట్రెజరీ, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో తన ఛాంబర్‌లో సమీక్షించారు. ఈ నెల 15వ తేదీన



ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో పేపర్ పరీక్ష ఉంటుందని అన్నారు. ఉదయం పరీక్ష నిర్వహణకు 37 కేంద్రాలు, సాయంత్రం పరీక్షకు 29 కేంద్రాలు మొత్తం 8717 అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. కొత్తగూడెంలో 16 కేంద్రాలు, పాల్వంచలో 6, మణుగూరులో 8, భద్రాచలంలో 7 కేంద్రాల్లో ఉదయం పరీక్ష జరుగుతుందని అన్నారు. సాయంత్రం కొత్తగూడెంలో 16, పాల్వంచలో ఒకటి, మణుగూరులో 5, భద్రాచలంలో 7 కేంద్రాల్లో పరీక్ష జరుగుతుందని చెప్పారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అదనపు ఆర్టీసీ బస్సుల ఏర్పాటు చేయాలని చెప్పారు. పరీక్ష నిర్వహణకు 380 మంది ఇన్విజిలేటర్లు, 148 మంది హాల్ సూపరింటెండెంట్లు, 37 మంది శాఖ పరమైన అధికారులు, 37 మంది చీఫ్ సూపరింటెండెంట్, 9 మార్గాలకు 9 మంది రూట్ అధికారులను నియమించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఏఎస్పీ విజయబాబు, డీఈవో వెంకటేశ్వర చారీ, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి, ఆర్టీసీ డీవీఎం భవాని ప్రసాద్ పాల్గొన్నారు. టెట్ పరీక్షకు సంబంధించి అభ్యర్థులకు ఏవైనా సలహాలు, సందేహాలు ఉంటే డీఈవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని ఆయన తెలియజేశారు. హెల్ప్ లైన్ కోసం పూసపాటి సాయి కృష్ణ 9396654181 నంబర్‌కు కాల్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

## రైతు రుణ మాఫీ పథకంపై సమీక్ష

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.99,999 వరకు చేసిన రైతు రుణమాఫీ పథకం జిల్లాలో అమలవుతున్న తీరుపై జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ, కోఆపరేటివ్, అధికారులు, వివిధ బ్యాంక్ అధికారులతో నిర్వహించిన



సమీక్షలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని, మాట్లాడారు.

ఈ సమీక్షలో ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, అదనపు కలెక్టర్ మధు సుధన్ నాయక్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పోస్టర్ తయారీ పోటీల విజేతలు వీరే

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని సింగరేని ఉన్నత పాఠశాలలో జరిగిన పోస్టర్ తయారీ పోటీల్లో విజేతలను డీఈవో ఎం.వెంకటేశ్వరచారీ ప్రకటించారు. ప్రథమ స్థానంలో పాల్వంచ బాలికోన్నత పాఠశాలకు చెందిన సఫియా బర్కత్, ద్వితీయ స్థానంలో కరకగూడెం కేజీబీవీకి చెందిన దీక్షిత, తృతీయ స్థానంలో సింగరేని ఉన్నత పాఠశాలకు చెందిన జేబీ అభిమన్యు నిలిచారు. వీరికి నగదు పారితోషికంగా రూ.500, రూ.300, రూ.200 అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, సైదులు, సింగరేణి హైస్కూల్ హెచ్ఎం పూల్‌సింగ్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన డీఈవో



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

జిల్లా విద్యాశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర చారీ శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యాలయం అధికారులు పాల్గొన్నారు.

## రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోండి

**- నేడు కోర్టులో జాతీయ లోక్ అదాలత్**

కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:

సత్వర న్యాయ పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. కొత్తగూడెం కోర్టులో ఈ నెల 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నామని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మీ బందువుల మీద కానీ, మీ మీద కానీ, మీకు తెలిసిన వాల్ల మీద కానీ ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ రాజీ చేసుకునేందుకు మంచి



అవకాశం ఉందని, లోక్ అదాలత్‌లో పరిష్కారమైన కేసులు అప్పీలుకు అవకాశం లేని అంతిమ తీర్పు అని అన్నారు. రాజీ పడదగిన క్రిమినల్‌కాంపౌండబల్ కేసులు, సివిల్ కేసులు, యాక్సిడెంట్ కేసులు, చిట్‌ఫండ్‌కేసులు, భూ తగాదాలుకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు ఈ లోక్ అదాలత్‌లో రాజీ చేసుకొని కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు.

## ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల జాబితాపై అభ్యంతరాలు, అప్పీళ్ల స్వీకరణ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల జాబితాపై అభ్యంతరాలు, అప్పీళ్ల స్వీకరణ నిమిత్తం జిల్లా విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది, వెరిఫికేషన్ టీం ఆధ్వర్యంలో సింగరేణి ఉన్నత పాఠశాల కొత్తగఊడెంలో వెరిఫికేషన్ క్యాంపు నిర్వహించడం జరిగింది. క్యాంప్‌ని జిల్లా విద్యాశాఖాధికారి పరిశీ లించారు. బదిలీలపై 11, పదోన్నతులపై 40 అప్పీళ్లు స్వీకరించినట్లు డీఈవో తెలియజేశారు. రేపు కూడా అభ్యంతరాలు స్వీకరణ ఉంటుందని



అన్నారు. జాబితా, ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్స్‌పై అభ్యంతరాలు ఉంటే తగు ఆధారాలు, ఒ రిజినల్ సర్టి ఫికెట్లు, సర్వీస్ రిజిస్టర్‌లతో సింగరేణి ఉన్నత పాఠశాలకు వెరిఫికేషన్ నిమిత్తం హాజరు కావచ్చునని తెలియజేశారు. పర్యవేక్షకులు జ్యోతి, అప్పారావు, కిరణ్‌కుమార్‌లు ఉన్నారు.

## మంత్రి పువ్వాడకు అభినందనల వెల్లువ

**-మంత్రిగా మూడేళ్ళు పూర్తి చేసుకోవడంతో పలువురు అభినందనలు**
**-ఖమ్మం క్యాంపు కార్యాయంలో సర్వమత ప్రార్థనలు, కార్యకర్తలు, ప్రజల మధ్య కేక్ కటింగ్**

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి నాలుగేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన టీఆర్ఎస్ నేతలు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పలు పార్టీల నేతలు, ప్రజాసంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు, వైద్యులు, జర్నలిస్టులు ఆయనను కలిసి శాలువాలతో కప్పి, పుష్పగుచ్చాలు, జ్ఞాపికలు అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీడీవోస్ క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులు, నాయకులు, పలువురు ప్రజాప్రతినిధుల నడుమ సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం నుండి ప్రత్యేకంగా వచ్చిన అర్చకులు మంత్రి పువ్వాడకు వేదాశీర్వచనాలు ఇచ్చి భద్రాద్రి రామయ్య ప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ పూనుకొల్లు నీరజ, ఖమ్మం కలెక్టర్ వీ.పీ.గౌతమ్, పోలీసు కమీషనర్ విష్ణు ఎస్.వారియర్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్, సుడాచైర్మన్ విజయ్‌కుమార్, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డీ.వీ.టీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ, కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఖమ్మం, కొత్తగూడెం ఆర్‌టీఏ మెంబర్‌లు వల్లభనేని రామారావు, గూడపాఇ శ్రీనివాస్, కార్పొరేటర్‌లు, వివిధ శాఖల ప్రభుత్వం అదికారులు, సిబ్బంది, డివిజన్ నాయకులు, తదితరులు మంత్రికి శాలువాలు కప్పి సత్కరించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు అప్జల్‌హాసన్, ఆర్‌వీఎస్‌సాగర్, నందగిరి శ్రీను, దాసరి రవికుమార్, శాబాసు జ్యోతి, స్వప్న, తదితరులు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు మంత్రికి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు.

## ప్రతి పనిలో సేఫ్టీబెల్ట్, రక్షణ పరికరాలు తప్పని సరిగా ధరించాలి

**- సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫారంల వద్ద ప్రతిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలి**
**-మణుగూరు ఏరియాలో పర్యటించిన డీఎంఎస్(ఎలక్ట్రీకల్) ఎస్. ఆనంద్ వేల్**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్08ః



ప్రతి పనిలో సేఫ్టీ బెల్ట్, రక్షణ పరికరాలు తప్పని సరిగా ధరించాలని డీఎంఎస్(ఎలక్ట్రీకల్) ఎస్. ఆనంద్ వేల్ అన్నారు. ఆయన మణుగూరు ఏరియాలో మూడు రోజుల పాటు పర్యటించి ఓసీ మైన్స్, కేసీహెచ్‌పీ, సబ్‌స్టేషన్లను పరిశీలించి శుక్రవారం ఏరియా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎలక్ట్రీకల్ రెగ్యూలేషన్స్‌లో కొత్తగా వచ్చిన మార్పులు, చేర్పులపై చర్చించారు. రెగ్యూలేషన్స్‌లో పొందు పర్చిన ప్రకారం నిబంధనలు పాటిస్తే విద్యుత్ ద్వారా జరిగే ఎలాంటి ప్రమాదాలను కూడా జరగకుండా నివారించవచ్చన్నారు. విద్యుత్ వల్ల కలిగే ముప్పు తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి పనిలో రక్షణ పరికరాలు ధరించేలా అధికారులు చూడాలన్నారు. ప్రతి పనిలో సేఫ్టీ ముఖ్యమని అన్నారు. ఏరియాలో సబ్‌స్టేషన్లు, ట్రాన్స్ ఫారంల వద్ద ఉద్యోగులు తప్ప ఇతరులు కానీ, పశువులు కానీ ప్రవేశించకుండాప్రతిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. తొలుత ఏరియా జీఎం ఆధ్వర్యంలో డీఎంఎస్ ఆనంద్‌వేల్, డీవై డీఎంఎస్(ఎలక్ట్రీకల్)ను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో డీవై డీఎంఎస్(ఎలక్ట్రీకల్) లడ్డా, ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం కృష్ణయ్య, ఏరియా స్టేఫ్టీ ఆఫీసర్ వెంకటరమణ, ఏరియా ఇంజనీర్ నర్సిరెడ్డి, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, ప్రాజెక్టు ఇంజనీర్ వీరభద్రుడు, ఏరియా అధికారులు మధన్‌నాయక్, రాంబాబు, రవీందర్, జి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పంట రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాలి

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్





**ఖమ్మం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త ః**
రైతు పంట రుణమాఫీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శుక్రవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పంట రుణమాఫీపై చేపట్టిన ప్రత్యేక జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులకు అండగా ఉండాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం రుణమాఫీ చేపట్టిందన్నారు. 1ఏప్రిల్ 2014 నుండి 11 డిసెంబర్, 2018 వరకు మంజూరు చేయబడిన పునరుద్దరణ పంట రుణాలు రుణమాఫీకి అర్హులని ఆయన తెలిపారు. 11 డిసెంబర్, 2018నాటికి బకాయి మొత్తం పరిగణిస్తారని, ఒక కుటుంబానికి రూ. ఒక లక్ష వరకు పంట రుణమాఫీ వర్తిస్తుందని ఆయన అన్నారు. జిల్లాలోని 3లక్షల 41వేల 23మంది రైతులకు ఈ పంట రుణమాఫీ అందుతుందని ఆయన అన్నారు. ఇప్పటివరకు మొదటి విడత క్రింద రూ. 25వేల రుణం వరకు 20891మంది రైతులకు రూ. 26.759కోట్లు, 2వ విడత క్రింద రూ. 25వేల నుండి రూ. 50వేల మధ్య గల 19443మంది రైతులకు రూ. 66.43కోట్లు అందించినట్లు ఆయన తెలిపారు. 3వ విడత క్రింద రూ. లక్షా 10వేల వరకు రుణం ఉన్న 53222మంది రైతులకు రూ. 297.251కోట్లు అందించినట్లు మంత్రి అన్నారు. డీబీటీ క్రింద ఫెయిల్ అయి పంట రుణమాఫీ అందని కేసులు 582ఉన్నట్లు, వీరి జాబితాను తీసుకొని సమస్య వెంటనే పరిష్కరించాలన్నారు. పంట రుణమాఫీ విషయమై సమాచారం రాని రైతులు సంబందిత క్లస్టర్ రైతు వేదికలో వ్యవసాయ విస్తరణాధికారిని సంప్రదించాలని, వ్యవసాయ విస్తరణాధికారులు కారణం తెలుసుకొని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. లక్షకు పైగా రుణం ఉన్నవారికి రూ. లక్ష పంట రుణమాఫీ అవుతుందని ఆయన తెలిపారు. సంబందిత శాఖలచే సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు ఉంటే పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలు పై కార్యచరణ చేయాలన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టా రైతులకు కొత్త పంట ఋణాలివ్వాలని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ.... వ్యవసాయ, సహకార శాఖలు క్రియాశీలక పాత్ర పోషించాలని, బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. అనంతరం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ.... ఏజన్సీ ప్రాంతంలో పట్టాదారు పాస్ పుస్తకాలు లేక ప్రత్యేక సమస్యలతో రైతులకు పంట రుణమాఫీ అందడం లేదని, ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. బ్యాంకర్లు ఏ రైతుకు పంట రుణమాఫీ అందజేశారో జాబితా కలెక్టర్, వ్యవసాయ శాఖకు సమర్పించాలన్నారు. వృద్ధాప్య పెన్షన్లు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను బ్యాంకర్లు ఆపవద్దని మానవతా దృక్పదంతో ఉన్న సమస్యగా అర్ధం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ..... వ్యవసాయ అదికారులు , రైతులకు పంట రుణమాఫీ పై అవగాహన కల్పిస్తామన్నారు. పంటరుణమాఫీ నిధులను పంపిణీ చేయడానికి ఆధార్ నెంబర్ల ద్వారా రైతుబంధు ఖాతాలను గుర్తించడం, బ్యాంకులు, ఎన్పీసీఐ సహకారంతో రైతులకు అందేలా చూడడం చేస్తామన్నారు. వ్యవసాయ, సహకార, బ్యాంకింగ్ శాఖలచే సమన్వయం చేసుకొని ప్రక్రియ పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ చేస్తామని కలెక్టర్ అన్నారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర మేయర్ పునుకొల్లు నీరజ, రైతుబంధు జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, ఎల్డిఎం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిణి సరిత, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, జిల్లా ఉద్యానవన అదికారిణి అనసూయ, బ్యాంకింగ్ కంట్రోలర్లు, బ్యాంకర్లు, వ్యవసాయ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.






## వసతి గృహాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

### అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్

**ఖమ్మం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త ః**
సంక్షేమ శాఖల పాఠశాలలు, వసతి గృహాల్లో మెనును పటిష్టంగా అమలు పరిచేలా వసతి గృహాల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్ శుక్రవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్, వసతిగృహాలలో పాటించవల్సిన విధివిధానాలపై హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఆర్సీఓలు, ప్రిన్సిపల్స్‌తో ఆయన సమీక్షించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రతి హాస్టల్లో మెనూ చార్ట్‌ను ఏర్పాటు చేసి దానికి అనుగుణంగా మెనూ పాటించాలని ఆదేశించారు. అదే విధంగా వసతిగృహములో వంటగది డార్మెట్రీలు మరుగుదొడ్లు, పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో క్రిమికీటకాలు, దోమలు రాకుండా మెస్ డోర్లు ఏర్పాటు చేయాలని, తగు చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యపరంగా విద్యార్థులకు తరచుగా మెడికల్ చెకప్ చేయించాలని, క్యాంపులు నిర్వహించాలని అన్నారు. ప్రతి హాస్టల్‌లో అన్ని రిజిస్టర్‌లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. విద్యార్థులకు చదువుపట్ల అవగాహన కల్పించి ప్రతి ఆదివారం స్లిప్ టెస్ట్‌లు నిర్వహించాలని వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదువులో ముందుంటే విధంగా ప్రోత్సహించాలన్నారు. ప్రతి 15రోజులు ఒకసారి వసతి గృహ సంక్షేమ అధికారి విద్యార్థులు చదువుకునే పాఠశాలలకు వెళ్ళి వారి యొక్క ప్రగతిని తెలుసుకోవాలని అన్నారు. హాజరు పట్టిక ప్రకారం విద్యార్థుల సంఖ్య ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జ్యోతి, ఆర్సీఓ జి జ్యోతి, ఆయా వసతి గృహాల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.



## ఖమ్మం బీజేపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

### -దరఖాస్తు చేసుకున్న బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్

**ఖమ్మం కార్పోరేషన్ ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్ధగా దరఖాస్తులో స్వీకరిస్తున్న సందర్భంలో ఖమ్మం జిల్లా నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్ ఖమ్మం అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రుద్ర ప్రదీప్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నాని, కింది స్థాయి నుంచి వచ్చినటువంటి మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చినటువంటి, భారతీయ జనతా పార్టీ కోసం అనునిత్యం కష్టపడుతూ నిబద్ధత, నిజాయితీతో పని చేస్తున్నటువంటి తనకు బీసీ సామాజిక వర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా ఖమ్మం అసెంబ్లీ నుంచి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర వన్ టౌన్ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్, కూతురు మురళి, పాలెపు రాము, కేసర్ల నాగరాజు, వాకధాని రామకృష్ణ, కిట్టు యాదవ్, కోటమర్తి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడానికి చర్యలు

### జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త ః**
స్పష్టమైన ఓటరు జాబితా రూపొందిం చడానికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పనపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... ఓటరు నమోదుకు ఈ నెల 19వరకు గడువు ఉన్నట్లు అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత నెల 26,27 ఈ నెల 2,3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యచరణ చేపట్టి ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ లెవల్ అధికారులను, ఫారం 6,7,8లతో అందుబాటులో ఉంచి కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. అట్టి ప్రత్యేక కార్యాచరణలో ఫారం 6కింద 12084, ఫారం 7 క్రింద 3044, ఫారం 8 కింద ధరఖాస్తులు అందినట్లు ఆయన అన్నారు. బూత్ స్దాయి అధికారులు క్షేత్రస్దాయిలో ఫారం 6,7,8ద్వారా వచ్చిన ధరఖాస్తులపై విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు సైతం బూత్ స్దాయి అధికారులకు సహకరిస్తూ స్పష్టమైన జాబితా రూపొందించడానికి సహకరించాలని ఆయన అన్నారు. జాబితా పరిరశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తేవాలని ఆయన తెలిపారు. నియోజకవర్గ స్దాయిలో ప్రతి బుధవారం, జిల్లా స్దాయిలో ప్రతి గురువారం రాజకీయ పార్టీల ప్రతినిదులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రముఖుల ఓట్లు జాబితాలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఈవీఎం డిమాన్ స్టేషన్ కేంద్రాలను ఇప్పటివరకు 12478 మంది సందర్శించినట్లు, 11630మంది మాక్ ఓట్ వేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొబైల్ డిమాన్ స్టేషన్ వాహనాలు 822పోలింగ్ కేంద్రాలలో ప్రచారం చేపట్టి ప్రజల్లో ఓటు హక్కు గురించి, ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానం గురించి అవగాహన కల్పించినట్లు ఆయన అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎలక్షన్ డీటీ అన్సారీ, ఆప్ పార్టీ ప్రతినిదులు ఎన్ తిఉమలరావు, పి శ్రీనివాస్, సీపీఐ పార్టీ ప్రతినిధి పి వెంకటేశ్వరరావు, ఐఎన్‌సి ప్రతినిధి ఎన్ సత్యం బాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఎల్ సతీష్, టీడీపీ ప్రతినిధులు కె కరుణాకర్, పీటీఆర్ కృష్ణప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

### -పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహ్మద్ జావిద్

**ఖమ్మం కార్పోరేషన్ ప్రభాతవార్త:**



ప్రజల సంక్షేమం, ప్రజా పరిపాలన, ప్రజల వద్దకే పాలన రావాలంటే కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, అందుకే ప్రజలందరు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా, నగర కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహ్మద్ జావిద్ కోరారు. శుక్రవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్‌పై ఖమ్మం నగర కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావిద్ ఆధ్వరనంయలో వాకర్స్‌తో కాంగ్రెస్ మాటముచ్చట కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా మహిళ కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ అహ్మద్ జహాన్ ప్రారంభించారు. వాకింగ్ చేస్తున్న ప్రజలందరిని కలిసి మాట్లాడారు. అప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికలు, ప్రస్తుత ప్రభుత్వ పరిపాలన విషయాలపై వాకర్స్ అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహ్మద్ జావిద్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు నిలువునా దోచుకుంటున్నాయని ఆరోపించారు. ప్రజావ్యతిరేక పాలన పోవాలంటే కచ్చితంగా కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, ఆ ప్రభుత్వం వస్తేనే పేద ప్రజలకు ,అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే అవకాశం ఉందన్నారు. ఖమ్మం అభివృద్ధి పేరుతో మమత ఆసుపత్రి చుట్టు రోడ్లు మంజూరు చేసుకుని, ఆయనే వర్క్‌లు చేసుకుంటూ కాంట్రాక్టర్‌గా అవతారం ఎత్తిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు పేదప్రజలకు ఏం న్యాయం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. జిగేల్ అనిపించే విధంగా లైట్లు పెడితే అభివృద్ధి జరిగినట్లా..? అని ప్రశ్నించారు. ప్రజలు రాబోయే రోజుల్లో పేదలకు అండగా ఉండే కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు.

# రహదారుల నిర్మాణానికి రూ.11.35 కోట్లు మంజూరు

## విప్‌రేగాకు పగడాల కృతజ్ఞతలు

ప్రభాతవార్త పినపాక సెప్టెంబర్ 08

మండల పరిధిలోని పలు రహదారుల నిర్మాణ పనులకు రూ.11 కోట్ల 30 లక్షల నిధులను ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మంజూరు చేయించినట్లు బిఆర్ఎస్ మండలాధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు నియోజకవర్గంలోని సమస్యలను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేకంగా జిఓ 242తో నిధులు మంజూరు చేయించారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న విప్ రేగా కాంతారావుకు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, రవాణ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు



మండల ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిధిలోని రహదారుల నిమిత్తం మంజూరైన పనులు వివరాలు ఉన్నాయి. గడ్డంపల్లి నుంచి ఆర్అండ్‌బి మెయిన్ రోడ్డు వరకు రూ.80 లక్షలు, గడ్డంపల్లి నుంచి సీతంపేట వరకు రూ.80 లక్షలు, అమరారం నుంచి కిష్టాపురం వరకు రూ.80 లక్షలు, ఇ.బయ్యారం సాయిబాబాబ గుడి నుంచి బిసి రావిగూడెం వరకు రూ.2 కోట్ల 20 లక్షలు, పోతిరెడ్డిపల్లి నుంచి కిందిగుంపు వరకు రూ.80 లక్షలు, ఉప్పాక బ్రిడ్జి నుంచి పోతిరెడ్డిపల్లి వరకు 96 లక్షలు, సింగిరెడ్డిపల్లి నుంచి గ్రామ వైకుంఠధామం వరకు 80 లక్షలు బిసి రావిగూడెం నుంచి చిక్కుడుగుంట వరకు 80 లక్షలు మంజూరుతోపాటు రెడ్డిగూడెం నుంచి వీరాపురం వయా టి.కొత్తగూడెం వరకు 75 లక్షలు, మల్లారం నుంచి వెంకటేశ్వరపురం వరకు కోటి 44 లక్షలు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మంజూరు చేయించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి గుమ్మడి గాంధీ, సొసైటీ అధ్యక్షులు రవిశేఖర్ వర్మ, ఉపాధ్యక్షులు బత్తుల వెంకటరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పార్టీ సీనియర్ నాయకలు దాట్ల వాసుబాబు, బొలిశెట్టి నరసింహారావు, సొసైటీ డైరెక్టర్ కొండేరు రాము, సీతంపేట ఉప సర్పంచ్ కొండేరు నాగభూషణం, నాయకులు చిట్టిమల్ల సాంబశివరావు, గాండ్ల ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.




## గర్భిణీలకు సీమంతం



అశ్వాపురం, సెప్టెంబర్08, ప్రభాతవార్త.

బూర్గంపాడు శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మండలంలో నిర్వహిస్తున్న పోషణ మాసోత్సవంలో భాగంగా శుక్రవారం తుమ్మలచెరువు, వెంకటాపురం పంచాయతీలలోని అంగన్‌వాడీ కేంద్రాలపరిధిలోని ముగ్గురు గర్భిణీలకు తుమ్మలచెరువు రైతువేదికలో సీమంతం, ఒక పాపకు అన్నప్రాశన వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎసిడిపీఓ సలోమి, సూపర్‌వైజర్ రాజేశ్వరి హాజరై మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలలో పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలచెరువు ఎంపీటీసీ తాటి పూజిత, సర్పంచ్ బండ్ల సంధ్యారాణి, అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో అన్ని రకాల వసతులు

## మణుగూరులో మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలించిన రేగా

మణుగూరు, ప్రభాతవార్త, :

అన్ని రకాల వసతులతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలో రూ.4.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కడాలేని విధంగా సువిశాలంగా అన్ని రకాల వసతులతో రాష్ట్ర ప్రభుత్వ ఇంటటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మిస్తుందన్నారు. తొలుత పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌డీఈ సైదుల్‌రెడ్డి, ఏఈ



రెన్‌హార్డు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, కీసర శ్రీనివాసరెడ్డి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, నూకారపు రమేష్, శ్రీను, రాహుల్, సురేష్, రమణ పాల్గొన్నారు.

**-మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన ప్రభుత్వ విప్ రేగా...**

మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిని శుక్రవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు



సందర్శించి పరిశీలించారు. ఆయా వార్డుల్లో రోగులను కలిసి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాలుగా వైద సేవలు ఆస్పత్రిలో ఎంతో మెరుగుపడ్డాయని అన్నారు. అనంతరం అక్కడ జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు రెండోవిడుత గొర్రెల పంపిణి



అశ్వాపురం, సెప్టెంబర్08, ప్రభాతవార్త.

రాష్ట్రప్రభుత్వం చేపట్టిన రెండోవిడుత గొర్రెలపంపిణి కార యక్రమంలో భాగంగా శుక్రవారం మల్లెలమడుగులోని లబ్దిదారులకు పశువైద్యాధికారిణి సరస్వతి ఆధ్వర్యంలో గొర్రెలు పంపిణీ చేశారు. ఈ కార యక్రమంలో సర్పంచ్ కోడి కృష్ణవేణి లబ్దిదారులు తూము చిన వీరరాఘవులు, వెలమ సత్యనారాయణ, వేల్పుల నాగేంద్రం, చుంచు సత్యం, గాదెనబోయిన మహేష్, కోడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 11వ వేజ్‌బోర్డు ఏరియర్స్ ఒకే దఫా చెల్లించాలి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్08:

11వ వేజ్ బోర్డు 23 నెలల ఏరియర్స్ ఒకే ధపా చెల్లించాలని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా జీఎం ఆఫీసు వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యలో నిర్వహించిన నిరాహారదీక్షలో పాల్గొని మాట్లాడారు. 2022న23 కంపెనీ లాభాల్లో కార్మికులకు 35శాతం వాటా చెల్లించాలని, కోల్ ఇండియా, సింగరేణిలో అధికారులకు చెల్లించిన విధంగా పెర్క్స్‌పై ఇన్‌కాంటాక్స్‌ను కంపెనీ చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు



నిర్వహిస్తుందన్నారు. ఈ దీక్షలకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యలు మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాంనర్స య్య, మేకల ఈశ్వర్, పుల్లారావు, ఆవుల నాగరాజు, శ్రీనివాస్, గంగాధర్‌రావు, సుభానీ, సందీప్, ప్రకాశ్, రవి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వెట్‌మిక్స్‌తో రహదారి మరమ్మతులు

అశ్వాపురం, సెప్టెంబర్08, ప్రభాతవార్త.



మణుగూరు–కొత్తగూడెం ప్రధానరహదారిపై బీజీకొత్తూరు స్టేజి నుండి మొండికుంటవరకు గోతులు ఏర్పడి తరచూ ప్రమాదాలు జరుగుతండటంతో స్పందించిన మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి తనస్వంత ఖర్చులతో శుక్రవారం వెట్‌మిక్స్‌తో గుంతలను పూడ్పించారు. బీజీకొత్తూరు స్టేజీ నుండి బీజీకొత్తూరు గ్రామంవరకు భారీగుంతలు ఏర్పడి స్కూల్‌బస్సు వెళ్ళడానికి ఇబ్బందులు పడుతుండగా ఆ రహదారిని బాగు చేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రయాణీకులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# గద్దర్, సియాసత్ దినపత్రిక ఎడిటర్ సంస్మరణసభ

అశ్వాపురం, సెప్టెంబర్08, ప్రభాతవార్త.

తెలంగాణ జనసమితి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మొండికుంటలో ప్రజా యుద్ధనౌక గద్దర్, సియాసత్ ఉర్దూ దినపత్రిక ఎడిటర్ జైరుద్దీన్ అలీఖాన్‌ల సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టీజేఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బరగడ దేవదానం, పగడాల కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా యావత్ భారతదేశంలో గద్దర్ తన ఆటపాటలతో పీడిత ప్రజల విముక్తికోసం అలుపెరగని పోరాటం చేశారని, తెలంగాణ ఉద్యమంలో ప్రజలను ఉద్యమంవైపు మళ్ళించిన ఘనత ఆయనకే దక్కుతుందని, గద్దర్ మనమధ్య భౌతికంగా లేకపోయినా పాటలరూపంలో ప్రజల



గుండెల్లో చిరకాలం నిలుస్తారని కొనియాడారు. గద్దర్ అంతిమయాత్రలో పాల్గొనడానికి వచ్చిన సియాసత ఉర్దూ దినపత్రిక ఎడిటర్ జైరుద్దీన్ అలీఖాన్ తొక్కిసలాటలో మృతిచెందడం బాధాకరమని, హిందూ ముస్లింల మధ్య మత వైరుధ్యాలు లేకుండా అన్నదమ్ములవలె కలసివుండేందుకు నిరతంరం శ్రమించారని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ప్రజల ఆకాంక్షలను కాపాడాలని పరితపించిన మహానుభావుడిగా కొనియాడారు. ఈ సమావేశంలో 1.ఖాళీగావున్న టీచర్ పోస్టులను భర్తీచేయాలని 2.నిరుద్యోగ భృతి చెల్లించాలని 3.గోదావరి ముంపుప్రాంతాల ప్రజలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని 4.రైతు రుణమాఫీ లక్షరూపాయలు ఏకకాలంలో చేయాలని5.పదిఎకరాలలోపు రైతులకు మాత్రమే రైతుబంధు వర్తింపజేయాలని 6.సాగులోవున్న అన్నిరకాల భూములకు పట్టాదారు పాసుబుక్కులు జారీచేయాలని 7.వ్యవసాయేతర భూములకు రైతుబంధు నిలిపివేయాలని తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి సురకంటి ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి పిప్పళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రమేష్, నాగేశ్వరరావు, పుల్లయ్య, రఘు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రేగాపై భూకబ్జా వార్తలు అవాస్తవం

### భూకబ్జాలను రేగాకు అపాదిస్తే చూస్తూ ఊరుకోం

**పినపాక:** ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తన అనుచరులతో కలిసి భూ కబ్జా చేస్తున్నారంటూ శుక్రవారం ఓ పత్రికలో వచ్చిన కథనంపై భవానీ శంకర్‌తీవ్రంగా ఖండించారు. ఆ పత్రిక వాస్తవాలు తెలుసుకోకుండా వార్తను ప్రచురించడం సరైంది కాదన్నారు. మండలం పోట్లపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 560/4లో 13 ఎకరాల భూమికి సంబంధించి ముగ్గురు గిరిజన మహిళలకు అదే గ్రామానికి చెందిన గిరిజనేతర రైతుల మధ్య గత కొంత కాలం నుంచి వివాదం జరుగుతున్న నేపథ్యంలో ఇరు వర్గాలు కోర్టుకు ఆశ్రయించగా ఐటిడిఎ కార్యాలయం ప్రభుత్వ అడిషనల్ ఏజెంట్ సిఎంఎ నెం; 16/2021 ఉత్తర్వుల ప్రకారం పైన పేర్కొన్న ముగ్గురు గిరిజన మహిళలకు వ్యతిరేకంగా తీర్పు వచ్చినట్టు తెలిపారు. కోర్టులో పరిష్కారం అయిన సమస్యకు విప్ రేగా కాంతారావుకు ఎలాంటి సంబంధం ఉంటుందని ప్రశ్నించారు. ఈ భూ వివాదంలో రేగాకు గాని, ఆయన అనుచరులకు గాని ఎలాంటి ప్రమేయం లేదన్నారు.

# బిటి రోడ్ ప్రధాతకు పాలాభిషేకం



**దమ్మపేటరూరల్, ప్రభాతవార్త :** అశ్వారావుపేట నియోజక వర్గాన్ని అన్ని విదాలుగా అభివృద్ధిలో పధంలో ముందుకు తీసుకువెళుతున్న స్థానిక అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు చిత్రపటాలకు స్థానిక గ్రామస్థులు శుక్రవారం పాలాభిషేకం చేశారు. దమ్మపేట పంచాయితీ ఉపసర్పంచ్ దారా యుగంధర్ ఆధ్వర్యంలో మల్లారం మోడల్ కాలనీ, కార్పెంటర్స్ కాలనీ వాసులు పాలాభిషేకం చేశారు. మల్లారం రైతువేధిక క్రాస్ రోడ్ నుండి జలగం సుధాకర్ ఇంటివరకు, మరలా మార్కెట్ యార్డ్ రోడ్‌ను కలుపుతూ మొత్తంగా 80 లక్షల నిదులను కిమీ బిటి రోడ్‌కు నిధులు మంజూరు చేసినట్లు ఉపసర్పంచ్ తెలిపారు. ఈ సందర్బంగా మండల కేంద్రంలో ఒకటి రెండు చోట్ల మినహా మొత్తం సిసి రోడ్లు, బిటి రోడ్లతో పట్టనం సుందరంగా ఉందని ఆయన అన్నారు. గత కొన్ని రోజుల క్రితమే పట్టణానికి సెంట్రల్ లైటింగ్ ను కూడా ఏర్పాటు చేసి పనులకు శ్రీకారం చుట్టిన ఘనత మెచ్చా నాగేశ్వరరావు దే అన్నారు. వచ్చే ఎన్నికలలో ప్రజలను ఓటు అడిగే హక్కు గానీ, అర్హత గానీ కేవలం బిఆర్ఎస్ నాయకులకు, ఆ పార్టీ కార్యకర్తలకే ఉందని, నిన్న గాక మొన్నటి వరకు బిఆర్ఎస్ పార్టీల ద్వారా లబ్ధిపొందిన కొందరు నాయకులు, కార్యకర్తలు గోడమీద పిల్లిలా వాలుకోసం చూస్తున్నారని ఆరోపించారు. నాయకులు ఎటువైపు ఉన్నా ప్రజలు అంతా గమనిస్తున్నారని, అభివృద్ధి చేసిందెవరో, చేసేదెవరో, చేయాల్సిందెవరో ప్రజలే గుర్తిస్తారని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అబ్దుల్ జిన్నా, పండూరి వీరబాబు, స్థానికులు అత్యం శేఖర్, జలగం సుధాకర్, దాసరోజు పుల్లయ్యా చారి, మోదుంపరపు వెంకటేశ్వరరావు, భాషా, జ్యోతి, నాగమణి, సత్యవతి, లక్ష్మి, మైనారిటీ మహిళలు ,తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ లక్ష్యం

**- గడప గడపకు కాంగ్రెస్‌లో మాజీ ఎమ్మెల్యే పాయం, డీసీసీబీ అధ్యక్షులు తుళ్లూరి**



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్08 :** మణుగూరు మున్సిపాలిటీలో పినపాక మాజీఎమ్మెల్యేచ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యల ఆధ్వర్యంలో శుక్రవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మణుగూరు పట్టణంతో పాటు భగత్‌సింగ్ నగర్, గాంధీనగర్, రామాలయంవీధి, చికెన్, మటన్ మార్కెట్ ఏరియాల్లోని పలు వార్డులో ప్రతి గడపకు పాదయాత్రగా వెళ్లి హైదరాబాద్, వరంగల్, చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ గురించి ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాల్లో ప్రజా సమస్యలు అనేక రకాల సమస్యలు వారి దృష్టికి తీసుకురావడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కారం చేస్తామని వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. తొలుత ఐఏటీయూసీ నిరాహారదీక్ష శిభిరాన్ని సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిక్లరేన్స్‌కు ఆకర్షితులై ఆయా గ్రామాల్లో పలు కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారు కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల వైస్ ఎంపీపీ కేవీరావు, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, పుచ్చకాయల శంకర్, తరుణ్‌రెడ్డి, కనకయ్య, వెంకట్రావు గౌడ్, బాజీ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పువ్వాడ, ప్రభుత్వ విప్ రేగాల పర్యటనను విజయవంతం చేయండి

**-బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణారెడ్డి**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వస్తున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ప్రభుత్వ విప్ మరియు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావుల పర్యటనను విజయవంతం చేయాలని బూర్గంపహాడ్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మధ్యాహ్నం 1.30 గంటలకు కస్తూర్బా కళాశాల ప్రారంభోత్సవానికి, 2 గంటలకు నూతనంగా నిర్మించతలపెట్టిన ప్రభుత్వ ఆసుపత్రి శంకుస్థాపనకు విచ్చేసే మంత్రి, ప్రభుత్వ విప్‌లు చేతులమీదుగా ప్రారంభం కానున్నట్లు, అదేవిధంగా ఈ కార్యక్రమాలకు జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావులు హాజరవుతున్నారని, కావున మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాలు, నాయకులు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మండల ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణం పిలుపునిచ్చారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు నియామకం



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా లంకా శ్రీనివాసరావు (అబ్బులు)ను నియమిస్తూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య శుక్రవారం ఆదేశాలను జారీ చేశారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని వివిధ మండలాలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను ఆయన నియమించారు. అందులో భాగంగా దుమ్ముగూడెం మండలానికి మరోసారి అధ్యక్షుడిగా లంకా శ్రీనివాసరావును నియమిస్తూ నియామకపత్రం జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం దుమ్ముగూడెం మండలం అధ్యక్షుడిగా నియమించడం పట్ల లంకా శ్రీనివాసరావు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయనని, వచ్చే ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి దుమ్ముగూడెం మండలంలో అత్యధిక మెజార్టీ ఓట్లు సాధించేలా పనిచేస్తానని ఆయన తెలిపారు. మరోసారి నూతనంగా దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా లంకా శ్రీనివాసరావును నియమించడం పట్ల పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను అభినందించారు.

## ఇల్లెందు వార్త



### ఎమ్మెల్యేకు సన్మానం



**ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రబాతవార్త8:** పట్టణంలోని గోవింద్ సెంటర్ వద్ద ఉన్న పెన్షనర్స్ భవనంలోఎమ్మెల్యే హరిప్రియకు రిటైడ్ ఉద్యోగస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బగఅమె మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం రిటైడ్ ఉద్యోగులకు అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఇదిఇలా ఉండగ తమకు మీట్ హాల్ లేకకు తీవ్రఇబ్బందులుపడుతున్నట్లు తమకు అవసరమైన మీట్ హాల్ భవననిర్మాణానికి నిధులు మంజూరీ చేయిచాలని కోరగ, సానుకులంగ సప్పందిచిన ఎమ్మెల్యేనిధులు మంజూరీ చేయించేందుకు ప్రభుత్వంతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు స్వామినాథ్, ముత్తయ్య, చారీ, సత్యనారయణ, రాంమూర్తి, రాములు, లక్ష్మిరాజ్యం, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

### వైసీఓఏ క్లబ్‌లో కృష్టాష్టమి వేడుకలు



**ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రబాతవార్త8:** వైసీఓఏ క్లబ్ నందు సింగరేణి, సేవా సమితి అధ్వర్యంలో ఘనంగా కృష్టాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక జీఎం జాన్ ఆనంద్, నిమ్మి ఆంనంద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భగ చిన్నారులు చిన్ని కృష్ణులుగా, బాలికలు గోపికలుగా వేసి వేషదారణలు చూడ ముచ్చటగా అందరిని ఆకట్టుకున్నాయి. ఇక మహిళలు చేసిన కోలా నృత్యం అలరించాయి. అనంతరం ఉట్టికోట్టే కార్యమ్రాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం మల్లారపు మల్లయ్య, సేవా సమితి సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు



**సత్తుపల్లి, సెప్టెంబర్ 08,ప్రభాతవార్త:** శ్రావణ మాసం చివరి శుక్రవారం మహిళలు ఘనంగా ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. సాంప్రదాయ బద్దంగా శ్రావణ మాసం నెల రోజుల మొత్తంలో ప్రతి శుక్రవారం మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో గౌరీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తెలుగు మహిళా నాయకురాలు బొంతు విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేంసూరు మండలం, భీమవరం గ్రామంలో నిర్వహించిన శ్రావణ శుక్రవారం పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ చాలీస్ పారాయణం చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# అగ్రజుని ఉగ్రరూపం

## పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలిచితీరాలి
## శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న పెద్దాయన
### తనవల్ల లబ్ధి పొందినవారంతా ఆలోచించాలంటూ హితవు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

సరిగ్గా నాలుగుదశాబ్ద కాలాలు దాటాక అశ్వారావుపేట నియోజకవర్గ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు సంభవిస్తున్నాయి. జలగం వెంగళరావు తరువాత., స్థానిక ప్రజల మనసుల్లో అంతటి స్థానాన్ని సాధించుకుని, “పెద్దాయన” గా అభిమానాలందుకుంటున్న ఆ అగ్రజుడు, జూలు విదిల్చారు. సౌమ్యుడిగా పేరున్న ఆయన., ఈరోజు తానేమిటో చూపించే పనిలో పడ్డారు. ఇన్నేళ్ల తన పదవీకాలంలో ప్రత్యక్షంగానో పరోక్షంగానో తన ద్వారా ప్రయోజనాలు పొందిన వారంతా, తనవెంట సాగాలని ఆయన ఆకాంక్షించడం ధర్మమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్న తరుణంలో, తదనుగుణంగా ఆ అగ్రజుడు రాజకీయ కదనరంగంలోకి దూకేయడం అందరినీ ఆశ్చర్యపరుస్తున్నది. తన సహజశైలికి విరుద్ధంగా కరాకండిగా మాట్లాడేస్తున్నారు. సమస్త అనుచరగణాలను సమాయత్తం చేయడమే కాకుండా, ఖచ్చితంగా తనవెంట ఉండితీరాలని, బిఆర్ఎస్ సంగతి తేల్చాలని ఆయన క్యాడర్‌కి హితబోధ చేస్తున్నారు. ఈవిధంగా డిమాండ్ చేసే హక్కు తనకున్నదని, అన్నిరకాలుగా తనను వాడుకున్న వారంతా ఈరోజున, తనవెంట ఒక్కటిగా కలిసి రావాలని పిలుపునిస్తుండటం విశేషం. వివిధ క్యాడర్‌ల వారీగా విడగొట్టి ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల పోరులో ఎలాంటి వ్యూహాలను అవలంబించాలో సూచిస్తున్నారు. తొలినుంచీ తనతో ఉన్న పలువురు ప్రముఖుల విషయంలో కూడా ఆయన ఖచ్చితంగా ఉన్నారు. తన క్యాడర్‌ని నిలబెట్టుకో డానికి అంతటి అగ్రజుడు కూడా ఇంతగా శ్రమించాలా అనే అనుమానం రావచ్చు. నిజమే కానీ తప్పడం లేదు. అదంతా ఇప్పటిదాకా, అధి కార బిఆర్ఎస్‌తో ఏదోరూపంలో అనుబంధంలో ఉన్నది. పదవుల రీత్యా, లేదా కాంట్రాక్టుల చట్రం లోనూ ఇరుక్కుని ఉక్కిరిబిక్కిరి అవుతు న్నారు. ప్రధానంగా దమ్మపేట మండలంలోనే ఈ సంకట పరిస్థితి ఎక్కువగా ఉన్నది. అందువల్ల వారినందరినీ బయటికి తెచ్చుకోవడం కాస్త ఇబ్బంది కలిగిస్తున్నదంటున్నారు. ఓ ఇద్దరు నాయకులైతే, నేరుగా అగ్రజుణ్ణి వ్యతిరేకించి, తాము ఎంఎల్ఎ వెంటే ఉండిపోతామని మొండికేసినట్లు తెలుస్తున్నది. ఇంట గెలిచి రచ్చ గెలవాలనే సామెతలా, పెద్దాయన ముందుగా తన సొంతగడ్డమీద అనుచరగణాన్ని సంపూర్ణంగా సమీకరించి, తానేదైతే త్వరలో సాగించబోతున్న మహాయజ్ఞంలో ప్రగతిఫలాలను అందించాలని ఆయన అహర్నిశలూ శ్రమించడం నిజంగా ఇదొక ప్రత్యేకతగానే చెప్పుకుంటున్నారు. ఇంతకీ చెప్పొచ్చేదేమంటే, ఆ ప్రముఖుడు ఈ ప్రాంతంలో తనకంటూ ఒక ప్రత్యేక క్యాడర్‌ని స్థాపించు కున్నారు. అది కాస్తా కాలక్రమేణా బిఆర్ఎస్ లో ఇమిడిపోయింది. ఇప్పుడు దాన్ని విడగొట్టి కాంగ్రెస్‌ని బలోపేతం చేయడానికి వినియో గించాల్సిన గురుతర బాధ్యత ఆయనపై పడింది. ఐతే ఇది అంత తేలిక కావడంలేదు. ఎందుకంటే అధికార పార్టీతో క్యాడర్ అధిక భాగం అతుక్కుపోయి ఉంది. ఇప్పటికిప్పుడు బయటికి వస్తే బిసి రుణాలు, గృహలక్ష్మి, వగైరా లబ్ధితో పాటు, కొన్ని నామినేటెడ్ పోస్టులు, ఇవన్నీ ప్రతిబంధకంగా తయారయ్యాయి. ఎంఎల్ఎ ని కాదన లేక అలా అని అగ్రజుని మాట తీసేయలేక పాపం ఈ విభాగం పడుతున్న తంటాలు పగవాడికి కూడా ఉండకూడదంటూ, వ్యాఖ్యానిస్తున్నారు రాజకీయాలను నిశితంగా గమనిస్తున్న తటస్థులంతా.




## గొర్రెల పెంపకం దారులకు దాణా, మందులు పంపిణీ


అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:



గొర్రెలు పౌష్టికంగా, ఆరోగ్యకరంగా ఉండేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాణా, మందులను పెంపకం దారులకు పంపిణీ చేశారు. గురువారం మండల పరిధిలోని నారంవారిగూడెం గ్రామంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి పుల్లారావులు పాల్గొన్నారు. ఈ క్రమంలో వారి చేతుల మీదుగా పెంపకం దారులకు దాణా, మందులను పంపిణీ చేశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేయడమే కాకుండా వాటి ఎదుగుదలకు, ఆరోగ్య సమస్యలకు అవసరమైన వాటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిత్యం రైతాంగం కోసం ఆలోచించే ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిని డాక్టర్ స్వప్న, ఎల్ఎస్ఎ మదార్ భక్ష్, ఓఎస్ దుర్గభవాని రైతులు పాల్గొన్నారు.

## రేవంత్‌కు రాంబాబు కృతజ్ఞతలు

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:



అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తుమ్మా రాంబాబును నియమించడం పట్ల తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ఆయన శుక్రవారం ప్రత్యేక కత్రుజ్ఞతలు తెలిపారు. నా మీద నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పజెప్పి నన్ను నియమించిన రేవంత్ రెడ్డితో పాటు సిఎల్‌పి నాయకులు మదిర శాసనసభ్యులు మల్లు భట్టివిక్రమార్క, డిసిసి అధ్యక్షులు భద్రాచలం శాసనసభ్యులు పోదెం వీరయ్య, టిపిసిసి మెంబర్ సున్నం నాగమణికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 10న అంబేద్కర్ జీవిత చరిత్రపై డ్రామా ప్రదర్శన

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:

ఈనెల 10వ తేదీ నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించి డ్రామాను ప్రదర్శించడం జరుగుతుందని ఎఎస్‌డబ్ల్యూఓ శివ భాస్కర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ˇ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర డ్రామాను నియోజకవర్గాల కేంద్రాల్లో భానుదయ ఆర్ట్స్ వారిచే ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అశ్వారావుపేటలోని గిరిజన భవన్‌లో సాయంత్రం 6గంటలకు ఈ ప్రదర్శన ఉంటుందనిఅభిమానులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## విజయ మారుతీశర్మకు డాక్టరేట్ ప్రధానం



దమ్మపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:

మండలానికి చెందిన పురోహితులు కామవరపు విజయ మారుతీశర్మకు తిరుమల తిరుపతి దేవస్తానం ద్వారా డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. శుక్రవారం జ్యోతిష్య ఆగమ విబాగాల్లో వారికున్న విద్యను గుర్తించి దేవస్తానం నందు వేదిక యూనివర్శిటీలో డాక్టరేట్ ప్రదానం చేశారు. ఇంతటి గొప్ప సత్కారం మన ప్రాంతం నుండి మారుతీశర్మకు లభించడం పట్ల పుర ప్రముఖులు, పెద్దలు సంతోషం వ్యక్తం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:

9వ తేదీ శనివారం మండలంలోని వినాయకపురం 33/11కెవి సబ్‌స్టేషన్‌లో ఫీడర్ మరమ్మత్తులు నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ అదికారులు తెలిపారు. ఫీడర్ మరమ్మత్తుల కారణంగా వినాయకపురం, నారాయణపురం, గంగారం సబ్ స్టేషన్‌ల పరిధిలో గల గ్రామాలకు ఉదయం 8గంటల నుండి మద్యాహ్నం 2గంటల వరకూ విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## పేటలో శ్రీకృష్ణుడి విగ్రహంతో ఊరేగింపు



అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలోని మార్వాడి వ్యాపారులు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ క్రమంలో శుక్రవారం పట్టణ పురవీధుల్లో కృష్ణుడి విగ్రహంతో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు, చిన్నారులు, యువత తదితరులు నృత్యాలు, కోలాట నృత్యాలతో, గోపిక కృష్ణుల వేష ధారణలతో స్వామివారి ఊరేగింపుకు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

## మంత్రి పువ్వాడకు శుభాకాంక్షలు తెలిపిన రావు

దమ్మపేట ఏజెన్సీ, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగా పువ్వడ అజయ్ కుమార్ బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకొని ఐదవ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా తెలంగాణ ఆయిల్‌ఫామ్ అడ్వైజరీ కమిటీ బోర్ మెంబర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లారైతు బంధు సమితి అధ్యక్షుడు రావు జోగేవ్వరరావు మంత్రి అజయ్ కుమార్‌ను శుక్రవారం మర్యాధ పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగన్‌వాడీలో పోషక వారోత్సవాలు



దమ్మపేట ఏజెన్సీ, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాలలో ఈనెల 1వ తేదీ నుండి జరుగుతున్న పోషక వారోత్సవాలలో భాగంగా దమ్మపేట–1, దమ్మపేట –2 అంగన్ వాడీ కేంద్రాలలో శుక్రవారం పోషక వారోత్సవాలను నిర్శహించారు. ఈ కార్యక్రమంలో మల్లారం సెక్టార్ సూపర్ వైజర్ సాలమ్మ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాలలో మహిళలకు , పిల్లలకు బలమైన పోషక ఆహారంతో కూడిన ఆహార పదార్థాలను పంపిణీ చేస్తుందని, తల్లులు, పిల్లలు ప్రతి రోజు ఆయా కేంద్రాలకు వచ్చి ప్రభుత్వం అందిస్తున్న భోజనాన్ని, గుడ్డు, బాలామృతం, ఆకు కూరలు, పాలు తదితర పోషకాలు కలిగిన ఆహారాన్ని అందిస్తుందని వీటిని సధ్వినియోయగం చేసుకోవాలని కోరారు. అలాగే బాలింతలు, గర్భిణీలు తీసుకోవాల్సిన ఆహార జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. శిశువు పుట్టగానే ముర్రుపాలు తాగించాలని, దీని వల్ల శిశువులలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అలాగే పిల్లలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలలని తల్లులకు సూచించారు. అనంతరం శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని కృష్ణుడి వేషం ధరించిన్న పిల్లలకు ఈ సందర్భంగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట –1, దమ్మపేట –2 సెంటర్ల టీచర్లు చక్రపు సుమిత, హేమ సుందరి, ఆయాలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఏడుమండలాల స్థాయి ఫాస్టర్ల సమావేశం విజయవంతం

### గ్లోబల్ ప్రేయర్ సెంటర్ అధ్యక్షులుగా లింగయ్య, సెక్రటరీగా సాల్మన్

కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:

గ్లోబల్ ప్రేయర్ సెంటర్ గౌరవ అధ్యక్షులు జాన్ ఎబినేజర్, ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయి లూసీ ఆధ్వర్యంలో శుక్రవారం 7మండలాల స్థాయిలో ఫాస్టర్స్ సమావేశంను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ ఎబినేజర్ గ్లోబల్ ప్రేయర్ సెంటర్ ప్రెసిడెంట్‌గా మట్టపల్లి లింగయ్య, సెక్రటరీగా వట్టంసాల్మన్‌ని ఎన్నిక చేశారు. అధ్యక్షులు లింగయ్య, కార్యదర్శి సాల్మన్‌ను ఎబినేజర్ అభినందించారు. వారి



కుటుంబానికి బహుమతిని కూడా అందించారు. ఈ సమావేశంలో మండలాలకు చెందిన ఫాస్టర్లు పాల్గొన్నారు.




# మీరును ప్రేమ కలిగి నడుచుకోనుడి



కారేపల్లి, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త) : మనం ఏ తప్పుడు మార్గములో ప్రయాణించకుండ ప్రేమ తత్వం నేర్పించిన యేసుక్రీస్తు మార్గములో ప్రయాణిస్తూ సమాజానికి నిజమైన ప్రేమ ఏంటో చూపించాల్సిన అవసరం ఉందని రెవరెండ్ చంద్రకాంత్ అన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామంలో గల ప్రభువు యేసు మందిరం నందు ప్రభ యేసు టి పురుషోత్తం చౌదరి ఆద్వర్యంలో 3రోజులు బైబిల్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డా॥రెవరెండ్ చంద్రకాంత్ మాట్లాడుతూ.... ప్రత్యేకముగా దేశ క్షేమము కొరకు సేవకుల ప్రార్ధన ప్రాముఖ్యత తెలిపారు. పేదలకు, బాధలలో ఉన్న వారికి అందుబాటులో ఉండి వారిని ఆదరించాలని తెలిపారు. వాస్తవానికి మిమ్మల్ని ద్వేషించువారు సమాజములో తప్పక ఉంటారన్నారు. మీరు అంటే పడని వారు మీ కుటుంబములో కానీ, మీ బంధువులలో కానీ, స్నేహితులలో కానీ ఉండొచ్చు. వారి యెడల మీరు చేయవలసినది ఒక్క ప్రార్ధనయే. వారిని క్షమించమని, దీవించమన్నారు. అనుదినము మన పరలోకపు తండ్రికి ప్రార్ధన చేయలని, వారి యెడల ద్వేషాన్ని పెట్టుకోవద్దని తెలిపారు. నిజమైన క్రైస్తవులు మిమ్మును ద్వేషించు వారి కొరకు ప్రార్ధన చేశారు. మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువును ప్రేమించవలన్నారు. ప్రేమ లేని క్రైస్తవ విశ్వాసి చేయు ఎంత గొప్ప దేదుని క్రియలైనను వ్యర్ధమే నిజ క్రైస్తవులు మిమ్మును ద్వేషించు వారి కొరకు ప్రార్ధన చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో సింగరేణి ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు టి మధుసుదన్, ప్రెసిడెంట్ బి సైమన్, సెక్రటరీ శాలేమురాజు, స్టీఫెన్‌పాల్, లివింగ్‌స్టన్, బాలకృష్ణ, జాన్ ప్రకాష్, విలియం కేరి, ఇల్లందు పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ ఎస్ దేవిడ్‌రాజు, సబ్ స్టేషన్ యోబు, మోసెస్, జాన్‌పాల్, ప్రభురాజు, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## మదన్‌లాల్‌ను కలిసిన మండల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు



వైరా, సెప్టెంబర్08, (ప్రభాతవార్త): వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్‌ను శుక్రవారం ఖమ్మంలో ఆయన నివాసం నందు వైరా మండలానికి చెందిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బానోతు మదన్‌లాల్ వారిని ఆప్యాయతగా పలకరిస్తూ ప్రతిఒక్కరిని మందలిస్తూ అనంతరం ఆయన మాట్లాడుతూ మనందరం బిఆర్ఎస్ కుటుంబం కలిసికట్టుగా ముందుకు పోయి పార్టీని గెలిపించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మండల, పట్టణ బిఆర్ఎసన అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, వర్తక సంఘం అధ్యక్షులు, కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు ధనేకుల వేణు, దారెల్లి పవిత్రకుమారి, చల్లగొండ్ల నాగేశ్వరరావు, ఇమ్మడి రామారావు, టి.నాగేశ్వరరావు, తాటిపూడి సర్పంచ్ బట్టా పెద్దభద్రయ్య, వైరా సొసైటీ డైరెక్టర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మేడూరి రామారావు, అప్పం సురేష్, సూర్యదేవర శ్రీధర్, ఏదునూరి శ్రీనివాసరావు, పెరుగు ప్రసాద్, గుజ్జర్లపూడి దేవరాజు, నూకల వాసు, తడికమళ్ళ నాగేశ్వరరావు, నాగార్జున్, దొంతెబోయిన గోపి, నల్లబోలు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ

కారేపల్లి, సెప్టెంబర్ 8,(ప్రభాతవార్త) : కారేపల్లి నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ షరీఫ్‌పాషా ఆద్వర్యంలో బోడెపూడి ట్రస్ట్ ద్వారా శుక్రవారం పేదలకు నిత్యావసర సరుకులు, యువకులకు క్రికెట్ కిట్ పంపిణీ అందజేశారు. సింగరేణి మండలం పేరుపల్లి గ్రామంలో పర్యటించిన బోడెపూడి రాజా అనారోగ్యంతో బాధపడుతున్న పూనెం కొండమ్మని పరామిర్శంచి నిత్యావసర సరుకులు అందజేశారు. అదే విధంగా పాత కేసీఆర్ కాలనీకి చెందిన సంకిని ఆదిలోక్ష్మకి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు పెరుపల్లి యువతకి క్రికెట్ కిట్‌ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుల ప్రసాద్, బైరుమళ్ళ రాజు, కొప్పుల రామకృష్ణ, షేక్ నాగుల్‌మీరా, వాసం శ్రీను, యూత్ లీడర్ అజ్మీరా వెంకటేష్, పాయం శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా సమావేశానికి తరలివెళ్ళిన బీఆర్ఎస్ నేతలు





కారేపల్లి, సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త) : వైరాలో ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ ఆద్వర్యంలో జరుగుతున్న నియోజకవర్గం స్థాయి సమావేశానికి శుక్రవారం మండల టీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో నేతలు తరలివెళ్లారు. కార్ల ర్యాలీని మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెదబోయిన ఉమా శకంర్ జెండా ఊపి ప్రారంభించారు. గత 2రోజులుగా దళితబంధు జాబితా అంశమై తాజా మాజీ ఎమ్మెల్యేల వర్గీయుల మధ్య నెలకొన్న విషయమై సమీక్షించటానికి ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లుగా తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎంపీపీ మాలోత్ శకుంతల, ఎంపీటీసీ మూడు జ్యోతి, మోహన్, మహిళా టీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, సర్పంచులు బానోత్ కుమార్, సక్రునాయక్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కె గౌస్‌పాషా, బానోత్ కోటి, రఘు, రోశయ్య, ఆంగోత్, మత్రునాయక్, సుడిగాలి బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.15వేలు ఆర్థిక సహాయం




వైరా, సెప్టెంబర్08, (ప్రభాతవార్త): వైరా గ్రేట్ విజన్ క్లబ్ రూ.15వేలు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి రూ.15వేలను కొణిజర్ల మండలం గుబ్బగుర్తికి చెందిన బందారు ఉమేష్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వైద్యఖర్చుల నిమిత్తం నగదును అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ నగదును అందించిన అనంతరం ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటున్న గ్రేట్ విజన్ క్లబ్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జీఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్, తోటకూర శ్రీకాంత్, వుయ్యూరి రామక్రిష్ణ, గోపి, మాదినేని నాగరాణి, సూర్యోదయ సామాజిక సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కామేపల్లి, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం ముచ్చర్ల 33కేవి సబ్ స్టేషన్ లైన్‌లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. ముచ్చెర్ల సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న ముచ్చెర్ల, జాస్తిపల్లి, ముచ్చెర్ల టౌన్ ఫీడర్, సాతానిగూడెం, బాసిత్‌నగర్ బంజర ఫీడర్‌లలో ఉన్న గ్రామాలకు రాజీవ్‌నగర్‌తండా, నారాయణపురం, సుక్కితండా, మద్దులపల్లి, లాల్యాతండా, కెప్టెన్ బంజర గ్రామాలలో ఇంటి, వ్యవసాయ బావుల కరెంటు కూడా నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు, రైతులు గమనించి తమకు సహకరించాలని కోరారు.

## గర్భిణీలకు శ్రీమంతాలు



కామేపల్లి, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త): సంపూర్ణ ఆరోగ్యం కు పోషకాహారం ఎంతగానో దోహదపడుతుందని కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ నారపరాజు దయామణి, కామేపల్లి సర్కిల్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ, గోపాలపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మస్తాన్ అన్నారు. కామేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పీఎల్ తండా అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ స్థాయిలో పోషణ మాసం ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గర్భిణీలకు సాంప్రదాయబద్దంగా సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. అనంతరం సీడీపీవో దయామణి గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు తీసుకోవాల్సిన పోషకాహారం, పరిశుభ్రత, మిల్లెట్స్, రక్త శాతంపై పిల్లలు తీసుకోవాల్సిన అదనపు ఆహారం, పిల్లల బరువులు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే ఆరోగ్యలక్ష్మీ భోజనంను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్సూర్, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు. తొలుత పోషకాహార స్టాల్ ఏర్పాటు చేశారు. ర్యాలీ కూడా నిర్వహించారు. పోషకాహార ఎగ్జిబిషన్ అందర్నీ ఆకట్టుకుంది.



## మంత్రిగా నాలుగు సంవత్సరాలు పువ్వాడ పూర్తి చేసుకోవడం పట్ల సంబరాలు



వైరా, సెప్టెంబర్08, (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ రాష్ట్రమంత్రిగా బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం వైరాలో వైరా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ క్యాంపు కార్యాలయం నందు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. వైరా మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, వనమా చిన్ని, రెబ్బవరం సర్పంచ్ సాదం రామారావు కేక్ కట్ చేసి బిఆర్ఎస్ శ్రేణులకు తినిపించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సునీత ప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధే మంత్రి అజయ్ అన్న లక్ష్యం అని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పధకాలు ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదూరి ప్రేమ్‌కుమార్, యండ్రాతి గోపాలరావు, ఇలాసాగరం నరేష్, మాచర్ల శంకర్, మొండెం క్రిష్ణంరాజు, శెట్టిపల్లి శ్రీనివాసరావు, శివ, ముదిగొండ పుల్లయ్య, ఏలూరి నర్సింహారావు, నల్లమోతు లక్ష్మీనారాయణ, మూల దుర్గాప్రసాద్, వల్లెపు రాము, ముఖేష్, వేల్పుల నారాయణ, మదార్, బత్తుల వెంకటేష్, నల్లగొండ నాని, బత్తుల లింగారావు, కారుకొండ బోస్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో సాగర్ జలాలు విడుదల పట్ల రైతులు హర్షం





*కల్లూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త*

వర్షాభావ పరిస్థితుల్లో ఎండిపోతున్న రైతుల పంట పొలాలను ఆదుకోవడం కోసం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చొరవతో విడుదల చేసిన సాగర్ జలాలను కల్లూరు మండలం, కప్పలబంధం సాగర్ రెగ్యులేటర్ వద్ద బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు జలాలను పరిశీలించి, పసుపు, కుంకుమ, పూలను జలాల్లో వదిలి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసి కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రై.స.స. మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘులు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం స్వతహాగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావడం, మరీ ముఖ్యంగా వరి సాగు విస్తీర్ణం ఎక్కువగా కలిగి ఉండటంతో, వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని, రైతులు పెద్ద మొత్తంలో వ్యవసాయ పెట్టుబడులు పెట్టి తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితుల్లో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రైతుల పక్షాన ప్రత్యేక చొరవ తీసుకుని సీఎం కేసీఆర్‌తో మాట్లాడి సాగర్ డ్యాంలో జలాలు తక్కుగా ఉన్నప్పటికీ రైతులను ఆదుకోవటం కోసం సాగర్ జలాలను విడుదల చేయించి, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి సహా నియోజకవర్గ రైతులను ఆదుకోవడం హర్షణీయం అని సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్రలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ఆదుకునే తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర నాయకత్వానికి రైతులు, ప్రజలు అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌పి అధికారులు, సర్పంచ్ నందిగాం ప్రసాద్, బీఆర్ఎస్ మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్‌లు తల్లపురెడ్డి సత్యనారాయణరెడ్డి, గొల్లమండల ప్రసాద్, వల్లభనేని శ్రీనివాసరావు, పుసునూరి శ్రీనివాసరావు, గుర్రాల పెద్ద నర్సి రెడ్డి, యరమల చెన్నారెడ్డి, తల్లపురెడ్డి భద్రారెడ్డి, వల్లభనేని రవి, పెద్దబోయిన నారాయణరావు, మాజీ ఎంపిటిసి వేము కృష్ణ, శీలం నారాయణరెడ్డి, మోదుగు నాగేశ్వరరావు, మంచాల బొడ్డయ్య, పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి కార్మికులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

### జేవీఆర్ ఓసి ముందు నిరాహార దీక్ష

*సత్తుపల్లి, సెప్టెంబర్ 08,ప్రభాతవార్త:*



సింగరేణిలో వేల కోట్లరూపాయలు లాభాలు వస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి కార్మికులకు సకాలంలో జీతాలు, ఏరియర్స్ ఇవ్వలేని దుస్థితిలో ఉన్నాయని కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని , సీపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ కమిటీ సభ్యులు సముద్రాల సుధాకర్, ధార భీమయ్యలు పిలుపునిచ్చారు.సత్తుపల్లి జేవీఆర్ ఓపెన్ కాస్టు కార్యాలయం ముందు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసీ సత్తుపల్లి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఒక్క రోజు నిరాహార దీక్షకు చేపట్టారు. సింగరేణి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం కుమ్మక్కై కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని, మోడీ, కేసీఆర్ ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని ఇబ్బంది పెడుతూ కార్పొరేట్ కంపెనీలకు వేల కోట్ల రూపాయలు కట్ట బెడుతున్నారని దండు ఆదినారాయణ, సముద్రాల సుధాకర్, ధార భీమయ్యలు ఆరోపించారు. ఇప్పటికైనా సింగరేణి వ్యాప్తంగా కార్మికులకు ఏరియర్స్‌ను ఈ నెల ఒక దఫా ఇవ్వాలని అదే విధంగా, లాభాల వాటా 35 శాతం ఇవ్వాలని,అలవెన్స్‌పై ఇన్‌కమ్‌టాక్స్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఏరియర్స్ తేదీ యాజమాన్యం ప్రకటించకుంటే ఏఐటియుసీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తూ అవసరమైతే సమ్మె చేయడానికి సన్నాహాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్యప్రకాష్,,బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి భరణి, బ్రాంచ్ కోశాధికారి దమ్మలపాటి నర్సింహారావు, కిష్టారం ఫిట్ కార్యదర్శి మరియు అ సిస్టెంట్ కార్యదర్శి కిషోర్ కుమార్, అజ్మత్, జేవీఆర్‌ఫిట్ కార్యదర్శి నర్సింహారావు, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి బరిగెల్ల శేఖర్, బి సుధాకర్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి నాగేశ్వరరావు తదితరులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

## బెటాలియన్ నుండి 25 మంది కానిస్టేబుళ్లు బదిలీ



*సత్తుపల్లి, సెప్టెంబర్ 08,ప్రభాతవార్త:*

బి, గంగారం 15వ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్న 25 మంది కానిస్టేబుళ్లను రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు (ఏఆర్) ఆర్మీ రిజర్వ్ పోలీస్‌కు బధిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం బెటాలియన్ ప్రాంగణంలో బధిలీలైన కానిస్టేబుళ్లకు వీడ్కోలు సభ నిర్వహించడం జరిగింది. 16 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి ఎంతో నిబద్దత, క్రమశిక్షణతో సర్వీస్ పూర్తి చేసి ఈ బెటాలియన్‌కు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టారని బెటాలియన్ కమాండెంట్ పి. వెంకట్రావు అన్నారు. వివిధ జిల్లాలకు బధిలీపై వెళ్తున్న వీరు ఆ ప్రాంతంలో కూడా మంచి సేవలందిస్తూ బెటాలియన్‌కు, కుటుంబ సభ్యులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాక్షించారు. బధీలపై వెళ్తన్న కానిస్టేబుళ్లకు సన్మానాలు చేసి మెమోంటోలు అందజేశారు. ఈ కార్యమ్రంలో అసిస్టెంట్ కమాండెంట్‌లు ఎం. ఉదయ్ భాస్కర్, ఎం. శ్రీనివాసరావు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు ఓటు హక్కు కలిగి ఉండాలి: ఆర్డీవో

*సత్తుపల్లి, సెప్టెంబర్ 08,ప్రభాతవార్త:*



ప్రజా స్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు పవిత్రమైందని, 18సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. సత్తుపల్లి మండలం, బి .గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఓటరు నమోదుపై ఇంజనీరింగ్ విద్యార్థినీ, విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఓటరుగా నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించినందున 18 సంవత్సరాలు నిండి కూడా ఇప్పటి వరకు ఓటరుగా నమోదు చేసుకోనటువంటి వారు ఫోన్ లో ఆన్‌లైన్ ద్వారా 6వ ఫారం పూర్తి చేసుకొని నమోదు చేసుకోవచ్చని విద్యార్థులకు ఆర్డీవో సూచించారు. లేదా 6వ ఫారం పూర్తి చేసి కార్యాలయంలోనైనా అందజేయవచ్చని అన్నారు. ప్రజా స్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని, ఓటు ద్వారా మంచి పరిపాలన దక్షత కలిగినటువంటి వారిని ఓటు ద్వారా ఎన్నుకునే అవకాశం ఉందని ఓటు యొక్క ప్రాధాన్యతను ఆర్డీవో అశోక్ చక్రవర్తి విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యోగేశ్వరరావు, ఆర్ఐ నరేష్, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఎల్ పార్టీ ప్రదర్శన

*సత్తుపల్లి, సెప్టెంబర్ 08,ప్రభాతవార్త:*




అర్హులైన పేద ప్రజలందరికీ గృహలక్ష్మీ పథకాన్ని అమలు చేయాలని, రేషన్ కార్డులు ఉన్నా, లేకున్నా ఇంటి స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ. 10 లక్షలు ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు లేని వారికి ప్రభుత్వమే మంజూరు చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా ఆధ్వర్యంలో సత్తుపల్లిలో శుక్రవారం ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ యోగేశ్వరరావుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా నాయకులు అమరపూరి శరత్, జిల్లా నాయకులు గంటా శ్రీనివాస్, మండల కార్యదర్శి తాటి రాజు, రుద్రాక్షిపల్లి ఉప సర్పంచ్ దుంపా రాఘవలు, నెక్కొంద అలివేలు,పాండ్ల నాగరాజు, శ్రీను,వెంకటమ్మ, సురేష్,వెంకటేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## స్పోర్ట్స్ స్కూల్‌లో సీటు సాధించిన పేద గిరిజన విద్యార్థులకు సన్మానం



*తల్లాడ, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త*

స్పోర్ట్స్ స్కూల్‌లో సీటు సాధించిన నిరుపేద గిరిజన విద్యార్థులు గుగులోత్ ప్రసాద్ నాయక్, బానోత్ రమేష్ నాయక్, కాపర్తి ఉమాశంకర్‌లను మండల పరిధిలోని మల్సూరు తండా గ్రామంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్ శుక్రవారం సన్మానించారు. విద్యార్థులు స్వీట్లు తినిపించి, శాలు వాతో సత్కరించారు. ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు కృష్ణ నాయక్, బోడ సతీష్ నాయక్, లింగయ్య నాయక్, బిచ్చ నాయక్, రమేష్ నాయక్, కృష్ణా నాయక్ పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు



*తల్లాడ, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త*

మండల పరిధిలోని బాలపేట, గోపాలపేట, కొడవటిమెట్ట గ్రామాలలో వైద్యాధికారి డాక్టర్ రత్నమనోహర్ పర్యవేక్షణలో శుక్రవారం ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామస్థులు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరం అని, ఎవరికైనా జ్వరం లక్షణాలు ఉంటే సమీపంలోని పల్లెద వఖానాలు లేదా తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అల్తాఫ్, శ్రీకాంత్, గోపి, విజయ్‌చందర్, హెల్త్ సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, మరియమ్మ, జయమ్మ, ఎఎన్ఎంలు జ్యోతి, త్రివేణి, శారద, అరుణిమ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్నేపల్లి శ్రీనివాస్‌కు సన్మానం



*తల్లాడ, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త*

పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన ఇస్నేపల్లి శ్రీనివాస్‌ను హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్ ఫౌండేషన్ జిల్లా బాధ్యులు గోవాడ ప్రశాంతి, సంస్థ చైర్మన్ డాక్టర్ బొడ్డపాటి దాసు, ఆర్‌డిఓఎం వెంకటేశ్వర్లు, హైకోర్టు లాయర్ అరుణాచలం, అయ్యప్పా, న్యాయవాది అజ్మీత్, ఉన్నిషా, పి. రత్నం, ఏపిఎం శుభాకర్, కె. సాయికుమారి, కోటి, సునీత, సుజాత, మచిలీపట్నం మండల సమాఖ్య సభ్యులు, వెలుగు సిబ్బంది, అధికారులు పాల్గొని శ్రీనివాస్ సేవలను కొనియాడుతూ జ్ఞాపికను, ధృవీకరణ పత్రాలను అందించి, శాలువాతో సత్కరాలతో అభినందించారు.

# బిఆర్ఎస్‌ను గద్దె దింపడమే లక్ష్యంగా పని చేయాలి: సౌజన్య

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని జిల్లా మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య పిలుపు నిచ్చారు. రానున్న రోజులలో కాంగ్రేస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆమె చెప్పారు. శుక్రవారం నేలకొండపలి ్ల నందు మండల మహిళా కాంగ్రేస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిధులుగా జిల్లా మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఏఐసిసి మెంబర్ ఫర్హాన హాజరైనారు. తొలుత మహిళా కాంగ్రేస్ నేతలు దొబ్బల సౌజన్య, ఫర్హానలకు మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు రేగూరి



వాసవి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో దొబ్బల సౌజన్య, ఫర్హానలు మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వ అధికారం లోకి రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని వారు విమర్శించారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.500లకే గ్యాస్ సిలెండర్, రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇంటినిర్మాణానికి రూ.5లక్షలు, వ్యవసాయానికి పెట్టుబడి రూ.15వేలు, వెనుకబడిన వర్గాల విద్యారులు అందరికి ఫీజు రీయంబర్స్‌మెంట్ వంటి పధకాలను అమలు చేస్తామని వారు చెప్పారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్-2 దోసపాటి కల్పన, మాజీ ఎంపిటిసి మెంబర్ సట్టు లక్ష్మి, మండల మహిళా కాంగ్రేస్ నాయకులు మన్నె ఉష, బోయిన నాగరాణి, మామిడి సుభద్ర, కొమ్మనబోయిన బాబులక్ష్మి, ధనావత్ చంద్రావతి, గొలుసు కుమారి, గొలుసు లక్ష్మి, అనుమాల ఈశ్వరమ్మ, హరి ఆదిలక్ష్మి, కాసాని పద్మ, కాసాని ఉమ, తుమ్మళ్ళ లక్ష్మి, అయితనబోయిన కుమారి, మంగమ్మ, రమాదేవి, నాగమణి, నిర్మల, గొలుసు విజయ, ఉమ, సౌమ్య, జోష్ణ, పిట్టల స్వాతి, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ధరల పెంపుదలకు వ్యతిరేకంగా సిపిఎం ధర్నా



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, నిరుపేదల పై పెంచిన అధిక ధరల భారాలకు వ్యతిరేకంగా మండల సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా ఆంధోళన నిర్వహించారు. రావెళ్ళ భవన్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన చేసారు. తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రభుత్వంకు వ్యతిరేకంగా వారు నినాధాలు చేసారు. ఈ ఆంధోళనలో గుడవర్తి నాగేశ్వర రావు, ఏటుకూరి రామారావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల నాయకులు రచ్చా నర్సింహరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, పగిడిక త్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, మారుతి కొండలరావు, మందడపు మురళీకృష్ణ, డేగల వెంకటేశ్వరరావు, శీలం అప్పారావు, దండా సూర్య నారాయణ, తెల్లమేకల శేషుబాబు, పెదపాక భాస్కర్, చింతలపాటి భాస్కర్, గాదె వెంకటేశ్వర్లు, రావెళ్ళ అజయ్‌కుమార్, పాపినేని బాబు, కేవి చారీ, దుగ్గి నర్సింహరావు, మారుతి సూర్యనారాయణ, దుగ్గి జానమ్మ పాల్గొన్నారు.

# కోరికలు తీర్చే కాకరవాయి కనకదుర్గమ్మ

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**
కొంగుబంగారంగా కోరికలు తీర్చే కాకరవాయి కనకదుర్గమ్మ గ్రామంలో వేడుకలు ఎప్పటినుండో పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారం మేరకు ఆలయ ధర్మకర్త అయిన లక్కరాజు రత్నప్రసాద్ ఏకైక కూతురు వెంకటసాయి సుప్రజకు ఉన్నత ఉద్యోగం రావటంతో ఉత్సవాల ఖర్చు ఆమె భరించినట్లు ఆలయ ధర్మకర్త రత్న ప్రసాద్ తెలిపారు. గ్రామ ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకునే పండుగకు ఇంటి ఆడపడుచుల్ని పిలిపించి కులమతాలకు అతీతంగా ఎంతో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. మొదట ఆలయానికి వచ్చిన భక్తుల వద్ద నుండి ఆలయ అర్చకులు లక్ష్మీనారాయణమూర్తి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. మొదట గ్రామంలో ఘనంగా బోనాలతో కనకదుర్గమ్మ అమ్మవారికి మంగళవాయిద్యాలు మేళతాళాలు మహిళల కోలాటాల మధ్య ఘనంగా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త రత్న ప్రసాద్ మాట్లాడుతూ..... ఎప్పటినుండో పూర్వీకుల నుంచి వస్తున్న కనకదుర్గమ్మ ఉత్సవాలను గనంగా నిర్వహిస్తున్నామని దుర్గమ్మ గుడి శిథిలావస్థకు చేరడంతో ఆలయ ధర్మకర్త కోరిక మేరకు 10 సంవత్సరాల క్రితమే ప్రస్తుతం ఉన్న పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి రూ. 2లక్షలు దుర్గాగుడి పునర్నిర్మాణం కొరకు విరాళంగా ఆర్థిక సహాయం అందించిన ఘనత ఆయనదేనని ఆయన తెలిపారు. అంతే కాకుండా గుడికి భక్తులు వెళ్ళేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటారని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు ఖమ్మం పార్లమెంట్



సభ్యులుగా ఉన్నప్పుడు రూ. 5లక్షల వ్యయంతో సీసీ నిర్మాణం చేపట్టారని ఆయన తెలిపారు. గ్రామంలో రైతులతో పాటు ప్రతి ఒక్కరు సుఖశాం తులతో ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరబోయినక మౌనిక, శ్రీనివాస్, సర్పంచన అన్నం లింగారెడ్డి, గ్రామ కార్యదర్శి మేకల పావని, గ్రామ పెద్దలు కాకి వెంకట్‌రెడ్డి, దంతాల బాలరాజు, కొండా లక్ష్మీనర్సయ్య, బోనగిరి మధు, తాటికొండ ఆంజనేయులు, చెల్లె తనీష్‌కుమార్, వేణుగోపాల దేవస్థానం చైర్మన్ పొలిశెట్టి వెంకటేశ్వర్లు, అన్నగుండబోయిన ముత్తయ్య పాల్గొన్నారు.

## ప్రజాపంథా, సిపిఐల ఆందోళన



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**
నేలకొండపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారిగా పని చేస్తున్న డాక్టర్ కే.రాజేష్ బదిలీని వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐఎంఎల్ ప్రజాపంథా, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో ఆయా పార్టీల శ్రేణులు శుక్రవారం ప్రభుత్వ హస్పిటల్ ముందు ధర్నా ఆంధోళన నిర్వహించారు. హస్పిటల్‌లో పని చేస్తున్న వైద్యులను బదిలీ చేయడం అన్యాయమని వారు ఆంధోళన వ్యక్తం చేసారు. హస్పిటల్‌లో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను, వైద్య సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని, శిధిలావస్థలో ఉన్న హస్పిటల్‌కు కొత్త భవనాన్ని నిర్మాణం చేపట్టాలని వారు నినాధాలు చేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అనంతరం, స్థానిక హస్పిటల్ వైద్యుడు డాక్టర్ మురళీకృష్ణకు వారు వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, మండల సిపిఐ సహయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మండల సిపిఐఎంఎల్ ప్రజాపంథా కార్యదర్శి చిర్రా బిక్షం, మండల సిపిఐ నాయకులు కాశబోయిన అయోధ్య, దాసరి వంశీ, మెట్టెల సాయి, పగిడికత్తుల నవీన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తహాశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ధర్నా




**కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**
కామేపల్లి తహాశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు.ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, గృహలక్ష్మీ కింద రాజకీయ నాయకుల జోక్యం లేకుండా సొంత స్థలంలో ఇల్లు నిర్మించాలని, నిరుద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.మిగిలిపోయిన రైతుల భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం తహాశీల్దార్ కుందూరు లక్ష్మీకి

డిమాండ్లతో కూడిన మెమోరాండంను సమర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, సీనియర్ నాయకులు వింజ నాగభూషణం, బాదావత్ శ్రీనివాస్, కాటినేని కృష్ణమూర్తి, వేల్పుల శాంతయ్య, ఎస్కె హుస్సెన్, ఉప్పతల వెంకన్న, అనంత రాములు, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో ఫ్రైడే-డ్రైడే

**కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**



ముచ్చర్లలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో ఫ్రైడే - డ్రైడే కార్యక్రమంను ముమ్మరంగా నిర్వహించారు. గ్రామంలో నీరు నిల్వ ఉన్న చోట దోమల నివారణకు ఆయిల్ బాల్స్‌ను వేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, గ్రామ పంచాయితీ సిబ్బంది, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి: ఏటుకూరి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**
ఈ నెల 10వ తేదీన నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు సిపిఎం సీనియర్ నాయకుడు నూతక్కి గంగాధర్‌రావు (ఎన్‌జిఆర్) సేవా కమిటి ఆధ్వర్యంలో జరుగనున్న నెల నెల వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌జిఆర్ సేవా కమిటి కన్వీనర్ ఏటుకూరి రామారావు పిలుపు నిచ్చారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ వైద్య శిభిరం లో బిపి, షుగర్‌తో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారని చెప్పారు. వైద్య శిభిరంలో చెవి,ముక్కు, గొంతు ప్రత్యేక నిపుణులు డాక్టర్ రాజేష్ , ఎస్‌కే.హస్నాద్‌బాబా (ఎంబిబిఎస్), డాక్టర్ కొల్లి అనుదీప్ ఎండి (జనరల్ మెడిసన్) రోగులకు వైద్య సేవలను అందిస్తారని,షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని వచ్చే వారికి వెంటనే మందులు పంపిణీ చేయడం జరుగుతుందని లేని యెడల ఉదయం ఆరు గంటలకు వైద్య శిభిరంకు వచ్చి షుగర్ పరీక్షలు చేయించు కోవాలన్నారు. ఖమ్మంకు చెందిన శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు కూడా చేస్తారని, కంటి గుడ్డు పై దురమాంసం ఏర్పడి ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తారని చెప్పారు. బిపి,షుగర్ రోగులకు రూ.100కే ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నారని ఆయన చెప్పారు. ఉదయం 6గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే వైద్య శిభిరం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని రోగులు వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఎన్‌జిఆర్ సేవా కమిటి నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, వల్లంచెట్ల భాస్కరరావు, కట్టెకోల వెంకన్న పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపి దాడికి ఖండన

**ముదిగొండ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**
సంగారెడ్డిలో అర్ధరాత్రి సమయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పైన దాడిని ఖండిస్తూ తెలంగాణ చౌక్‌లో నిరసన వ్యక్తం చేస్తుంటే ఎస్ఎఫ్ఐ నాయకులపై ఎబీవీపీ నాయకులు భాతిక దాడులకు తెగపడి రౌడీలుగా వ్యవహరించి జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ పై ఇనుప వస్తువుతో దాడి చేసి గాయపరిచిన ఏబీవీపీ దుండగులపై కేసు నమోదు చేయాలని ఎస్ఎప్ఐ జిల్లా అద్యక్షులు పోనుకుల సుధాకర్ డిమాండ్ చేశారు. కరీంనగర్‌లోని తెలంగాణ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం వద్దకు వచ్చి ఏబీవీపీ నాయకులు గుండాలుగా, రౌడీల లాగా పోలీస్‌ల ముందే భౌతిక దాడులకు పాల్పడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఎస్ఎప్ఐ నాయకులు జిల్లా అధ్యక్షులు అరవింద్, జిల్లా ఉపాధ్యక్షురాలు వినీష, తదితరులపై భౌతిక దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# కొత్తగూడెం పోటీలో పానిశెట్టి

- ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర
- కబ్జాకు గురైన భూమిని విముక్తి చేసి 300 మంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపకం
- దేవాలయ భూముల రక్షణ కోసం న్యాయ పోరాటం
- అధికార పార్టీ నాయకుల అక్రమాలపై పోరాటం
- బీజేపీ అసెంబ్లీ అభ్యర్థిగా పానిశెట్టి దరఖాస్తు





కొత్తగూడెం, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త: "ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో నడుం బిగించి ముందుకు కదిలారు... అతడే ఒక సైనికుడిలా అహర్నిశలు కష్టపడే తత్వం... నిరుపేదలు, నిరాశ్రయులకు నేనున్నా అనే భరోసా ఇచ్చి... అసలు ఎలాంటి అధికారం లేకపోయినా సరే 300 మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంచి పెట్టారు... దాని కోసం కోర్టులు, పోలీస్ కేసులను సైతం లెక్క చేయలేదు... తాను చేస్తున్న మంచి పనిని చూసిన వారు ఓర్వలేక అతనిపై కేసులు పెట్టి ఆంక్షలు విధించినా కానీ వాటిని లెక్క చేయలేదు... తాను అనుకున్న పనిని ఎలాగైనా పూర్తి చేయాలనే కృతనిశ్చయంతో ముందుకు సాగే తత్వం ఉన్న వారు... అలాంటి తనకు ఈ సారి అధికారం ఇస్తే ఖచ్చితంగా ప్రజలకు మరింత మేలు చేస్తారనే ఒక నమ్మకం ప్రజల్లో బలంగా నాటుకుపోయింది..." అతనే మన పానిశెట్టి వెంకటేశ్వర్లు... కొత్తగూడెం నియోజకవర్గం నుంచి బీజేపీ పార్టీ తరపున జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు పోటీ పడేందుకు తనకు అవకాశం ఇవ్వాలని అధినాయకత్వాన్ని కోరుకున్నారు... ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కీలక పాత్ర 2010వ సంవత్సరంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడిగా భద్రాచలం నుంచి హైదరాబాద్ అమర వీరుల స్థూపం ఘన్‌పార్క్ వరకు పాదయాత్ర చేశారు. 2011వ సంవత్సరం పాల్వంచలో ఏడు ఎకరాల భూమి కబ్జా నుంచి విముక్తి చేసి 300 మంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపకం చేశారు. 2009లో యువత మేలుకో తెలంగాణ ఏలుకో అని పాల్వంచ అన్ని వార్డుల్లో పాదయాత్ర చేశారు. అసలు తనకు ఎలాంటి పదవులు లేకపోయినా జనం కోసం ఇంతలా ఆలోచించే వ్యక్తి జనం కోసం పరితపించే నాయకుడి వెన్నంటే మేమంతా అంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు. వచ్చిన తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పాల్వంచ నుంచి ద్వారకా తిరుమల పాదయాత్ర కూడా చేశారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం, అనేక అక్రమ కేసులు, వంద ఎకరాల ప్రభుత్వ భూముల మీద పెద్ద ఎత్తున పోరాటం లోకాయుక్తలో ఫిర్యాదు, దేవాలయ భూముల రక్షణ కోసం న్యాయ పోరాటం, మైనింగ్ మాఫియాపై పోరాటం, అధికార పార్టీ నాయకుల అక్రమాలపై పోరాటం చేస్తూ జనం కోసం అలుపెరుగని వీరుడిగా, యుద్ధ భూమిలో ఓ సైనికుడిలా పోరాటం చేస్తున్నారు.

**- బీజేపీ అసెంబ్లీ అభ్యర్థిగా పానిశెట్టి దరఖాస్తు....**

బీజేపీ పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ అభ్యర్థిగా పానిశెట్టి వెంకటేశ్వర్లు శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇచ్చిన అవకాశం వినియోగించుకొని హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో పార్టీ తరపున కొత్తగూడెం నియోజకవర్గం నుంచి అవకాశం కల్పించాలని కోరుతూ తన దరఖాస్తును, బయోడేటాను అందించారు. బీజేపీని ఎంతమంది వదిలి పోయినా పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని, తనకు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయని, ఈ సారి అవకాశం కల్పించాలని ఆయన అధినాయకత్వాన్ని విన్నవించుకున్నారు. ఇటీవల కొత్తగూడెం వచ్చిన బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ కూడా పానిశెట్టి గురించి ప్రస్తావించడం కొసమెరుపు. ప్రజల కోసం పోరాటాలు చేస్తున్న నాయకుడు, పోలీస్ కేసులు ఎన్ని ఉన్నా లెక్క చేయకుండా ప్రజలకు మేలు చేయడానికి ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్న నేతగా పానిశెట్టి గురించి అభివర్ణించారు.



## అన్ని రంగాల్లో అభివృద్ధే ధ్యేయం

**ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్08: పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రధాన ధ్యేయమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలో సుమారు రూ.9 కోట్ల అంచనా వ్యయంతో జరుగుతున్న రోడ్డు విస్తరణ, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పీఆర్‌డీఈ సైదుల్‌రెడ్డి, ఏఈ రెన్‌హార్డు, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, కీసర శ్రీనివాసరెడ్డి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, వట్టం రాంబాబు, నవీన్ బాబు, నూకారపు రమేష్, శ్రీను, రాహుల్, సురేష్, రమణపాల్గొన్నారు.

**-నేడు మంత్రి పువ్వాడ అజయ్ పర్యటన..**

పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, భూర్గంపాడు మండలాల్లో శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పర్యటించనున్నట్లు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలో పర్యటించి మంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణుగూరు, భూర్గంపాడు మండలాల్లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పలు రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి తొలుత భూర్గంపాడు మండలంలోమధ్యాహ్నం 12.45 గంటలకు కేజీబీవీ స్కూల్ బిల్డింగ్ ప్రారంభించనున్నారని, అక్కడే మధ్యాహ్నం 1 గంటకు పీహెచ్‌సీ బిల్డింగ్‌కు శంకుస్థాపన, 1.30 గంటలకు జడ్పీటీసీ ఇంట్లో లంచ్ చేయనున్నట్లు తెలిపారు. అక్కడ నుంచి వచ్చి మధ్యాహ్నం 2.30 గంటలకు మణుగూరు రథంగుట్ట వద్ద అర్బన్ పార్కు ప్రారంభించనున్నారు. మణుగూరు మున్సిపాలిటీలో 2.45 గంటలకు పలు రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, మణుగూరు నూతన బస్టాండ్‌కు 3.గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం 3.30 గంటలకు కిన్నెర కళ్యాణ మండపంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని ప్రభుత్వ విప్ రేగా తెలిపారు.

## రూ.9.6 లక్షల విలువైన గంజాయి పట్టివేత

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త: ఇల్లెందు మండలంలోని బొజ్జాయిగూడెం సమీపంలోని సమ్మక్క సారక్క గద్దెల రోడ్డు సమీపంలో ఒడిస్సా నుంచి హైదరాబాద్‌కు మారుతి సుజికి వీ6 వాహనంలో తరలిస్తున్నారని పక్కా సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారు. నిందితులు ఇద్దరు ఒడిస్సాకు చెందిన సురేష్ సర్కార్, ఉత్తరాఖండ్‌కు చెందిన సందీప్ సిద్ధార్థలను గుర్తించారు. మూడో వ్యక్తి 5.4 కేజీల గంజాయితో యమహా బైక్ ఆర్15 అనే వాహనం నుంచి తప్పించుకున్నాడు. వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, రాంప్రసాద్, ఇల్లెందు సీఐ శ్రీనివాస్‌లు ఉన్నారు.



## మంత్రి పువ్వాడకు శుభాకాంక్షలు తెలిపిన చింతనిప్పు కృష్ణ చైతన్య

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త: రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్ళ సుపరిపాలన పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విడిఓస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రిగా పువ్వాడ అజయ్‌కుమార్ జిల్లా అభివృద్ధిపై చెరిగిపోని ముద్ర వేసుకున్నారని, ఖమ్మంకు నిధుల వరద పారిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మంత్రి అజయ్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ జైత్రయాత్ర కొనసాగుతోందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం నగర ప్రధా కార్యదర్శి మాటేటి కిరణ్ పాల్గొన్నారు.



## మంచినీటి పైప్‌లైన్ల లీకేజీలు లేకుండా మరమ్మతులు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక**

కొత్తగూడెం, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త: మంచినీటి పైప్‌లైన్ల లీకేజీలు తక్షణం మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఎంపీడీవోలను ఆదేశించారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయంలో పారిశుధ్య కార్యక్రమాలు, ఇంటింటి నుంచి తడి పొడి చెత్త సేకరణ, పంచాయతీ భవనాలు నిర్మాణం, హరితహారం, ఉపాధిహామీ పథకం పనులు, మంచినీటి సరఫరా తదితర అంశాలపై పంచాయతీరాజ్ , వైద్య, మిషన్ భగీరథ, స్వీప్ కార్యక్రమాలు నిర్వహణ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. లీకేజీలు వల్ల మురుగునీరు చేరి మంచినీరు కలుషితమవుతున్నాయని, తద్వారా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మరమ్మతులు చేపట్టాలని చెప్పారు. మంచినీటి ట్యాంకులను 10 రోజులకొకసారి తప్పనిసరిగా పరిశుభ్రం చేయాలని అన్నారు. జిల్లాలో 286 పంచాయతీలకు భవనాలు మంజూరు చేశామని, వాటిలో 31 చోట్ల పనులు ప్రారంభించలేదని, అసంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయతీ భవనాల నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు ఇచ్చిన నివేదికల్లో వ్యత్యాసం ఉందని, తప్పుడు నివేదికలుఅందజేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డీపీవో రమాకాంత్, జెడ్పీ సీఈవో విద్యాలత, ఉద్యాన అధికారి మరియన్న, జిల్లా వైద్యాధికారి శిరీష, ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు పాల్గొన్నారు.



## డ్రైనేను పకడ్బందీగా చేపట్టాలి

**-మున్సిపల్ కమిషనర్**

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త : డ్రైనేను పకడ్బందీగా చేపట్టాలని కమిషనర్ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అధికారులను ఆదేశించారు. శుక్రవారం డ్రైనేను పురస్కరించుకుని బురాన్‌పురం, శ్రీనగర్ కాలనీలో పర్యటించి ప్రజల్లో డెంగ్యూ దోమల నియంత్రణ, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరుగుతూ, వృధాగా ఉన్న వస్తువులు, నీరునిల్వ ఉన్న వస్తువులు ప్రదేశాలు పరిశీలించి, నీటి నిల్వతో డెంగ్యూ దోమలు వృద్ధి చెందుతాయని, నీటి నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ మల్లీశ్వరి, ఏఎంవో వెంకటేశ్వర్లు, మెడికల్ ఆఫీసర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం కార్పొరేషన్‌పై కాసుల వర్షం

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త : రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా పువ్వాడ అజయ్‌కుమార్ నాలుగేళ్ళు పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న శుభసందర్భంగా ఖమ్మంకు మరోసారి నిధుల వరద పారించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విజ్ఞప్తి మేరకు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీయూఎఫ్ఐడీసీ) ద్వారా ఖమ్మంకు రూ.100కోట్లు నిధులను విడుదల చేశారు. శుక్రవారం ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేతులమీదుగా జీవో కాపీని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు అందజేశారు. ఖమ్మం అభివృద్ధికి మరో రూ.100కోట్లు నిధులు ఇచ్చిన సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మం ప్రజల తరపున కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి నాలుగేళ్ళ సుపరిపాలన పూర్తి చేసుకున్న అజయ్‌కుమార్‌కు మంత్రి కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.